ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త

మంగళవారం 03, జూన్ 2025 16 పేజీలు




# ఇది ప్రజా ప్రభుత్వం

## డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన

9 వేల 326 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

భూ భారతి చట్టంతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

పేద ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా

జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్లు జారీ

ఇందిరా మహిళా శక్తి కింద మహిళల ఆర్థిక ఎదుగుదలకు తోడ్పాటు

మా పాప మా ఇంటి మణీ దీపం కార్య క్రమంపై జిల్లా కలెక్టర్ కు అభినందన

రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న డిప్యూటీ సీఎం

ఖమ్మం , జూన్ 2, ప్రభాత వార్త : పేదల సంక్షేమం, ప్రజలకు మోలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా ప్రజా పాలన అందిస్తున్నామని డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. సోమవారం ఖమ్మంలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గోన్నారు. ఉదయం ముఖ్య అతిథి అమర వీరుల స్థూపం వద్ద నివాళులర్పించిన అనంతరం పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో పోలీసు గౌరవవందనం స్వీకరించి జాతీయ పతాకావిష్కరణ చేసి తన సందేశాన్ని ప్రజలకు తెలియజేశారు.



2వ పేజీలో...





8వ పేజీలో...

# రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో.. అభివృద్ధి చేయడమే లక్ష్యం

కొత్తగూడెం, జూన్ 2 – ప్రభాతవార్త: రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో మరియు రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై తన సందేశాన్ని వినిపించారు.

నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం...

లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు

మహాలక్ష్మీ పథకంతో ఆడబిడ్డలకు అండగా

సాహసోపేతంగా రైతు రుణమాఫీలు

రాజీవ్ యువ శక్తితో నిరుద్యోగులకు భరోసా

ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హాజరైన ఎమ్మెల్యే కూనంనేని, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు





ఉదయం 10:30కు జూపెడ పల్లె దవాఖాన వద్ద డాక్టర్లు కోసం పడిగాపులు

2లో..



బీరోలు పల్లె దవాఖానలో డాక్టర్లు లేక, కాళీ కుర్చీలు దర్శనం

# ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు.. అందని వైద్యం!

సమయపాలన పాటించని వైద్య సిబ్బంది, ఒంటిగంటకే మూతపడుతున్న పల్లె దవఖాన తలుపులు

మంత్రి మాటలూ బేఖాతరు చేస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు...

విధులకు డుమ్మా కొడుతున్న వైద్య అధికారులపై చర్యలు తీసుకోవాలంటున్న స్థానిక ప్రజలు

తిరుమలాయపాలెం, జూన్ 01(ప్రభాతవార్త) గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు ప్రభుత్వ వైద్యం అందించాలన్న సదుద్దేశంతో పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి సత్ఫలితాలు మాత్రం కానరావడం లేదు.! ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండల పరిధిలోనిమొత్తం 02 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ప్రైమరీ హెల్త్ సెంటర్)లు ఉండగా, వీటి పరిధిలోనే 11 ఉప కేంద్రాలు

6వ పేజీలో...



16వ పేజీలో...

# సుక్మా జిల్లాలో 16 మంది మావోయిస్టుల లొంగుబాటు


## డయాగ్నస్టిక్ సెంటర్లను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో



## ఇది ప్రజా ప్రభుత్వం
### (మొదటి పేజీ తరువాయి..)

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని, భారత దేశంలోనే, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందనీ, పేదల సంక్షేమం, సమగ్ర పాలసీల రూపకల్పన, ప్రపంచ స్థాయి ఇన్ఫ్రా డెవలప్మెంట్, పారదర్శక సుపరి పాలన లక్ష్యాలుగా తెలంగాణ రైజింగ్ 2047 విజన్ పాలసీ రూపొందించాం మన్నారు. ఈ లక్ష్యాల సాధనకు ప్రభుత్వం ఇప్పటికే వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా అండ్ ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీలను సిద్ధం చేసిందని అన్నారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ను ప్రక్షాళన చేసి, గ్రూప్ పరీక్షలు విజయ వంతంగా నిర్వహించామని, నిరుద్యోగ యువతకు భవిష్యత్తుపై ఆశలను కల్పిస్తూ ఏడాది కాలంలోనే 55 వేలకు పైగా ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేసి నియామక పత్రాలను అందజేశామని తెలిపారు. భవిష్యత్తు తరాలకు స్వచ్ఛమైన పర్యావరణహిత ఇంధనాన్ని అందుబాటులో ఉంచాలనే ఉద్దేశంతో ప్రభుత్వం తెలంగాణ క్లీన్ అండ్ గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 ను రూపొందించిందని, ఇందులో భాగంగా 2030 నాటికి 20 వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన పునరుత్పాదక ఇంధన వనరుల ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆడబిడ్డలు ఆనందంగా ఉన్న ఇంట మహాలక్ష్మి నృత్యం తాండవిస్తుందని, ప్రభుత్వం మహాలక్ష్మి పథకం ప్రవేశపెట్టి మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందనీ, దీని ద్వారా జిల్లాలో ఇప్పటి వరకు మహిళలకు 167 కోట్ల 89 లక్షల రూపాయలు ఆదా అయ్యాయని అన్నారు. నానాటికి పెరుగుతున్న గ్యాస్ సిలిండర్ ధరల భారం మహిళలపై పడకుండా గ్యాస్ సిలిండర్ ను సబ్సిడీ పై 500 రూపాయలకే ప్రజా ప్రభుత్వం సరఫరా చేస్తున్నదనీ, ఖమ్మం జిల్లాలో ఇప్పటి వరకు 2 లక్షల 42 వేల 146 కుటుంబాలకు గ్యాస్ సిలిండర్లను సబ్సిడీపై సరఫరా చేసి సంబంధిత లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాలలో 26 కోట్ల 30 లక్షల రూపాయలు సబ్సిడీ సొమ్ము జమ చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. గృహ జ్యోతి పథకం క్రింద 200 యూనిట్ల లోబడి విద్యుత్ వినియోగిస్తున్న ప్రజలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందిస్తున్న దని, జిల్లాలో 130 కోట్ల 18 లక్షల రూపాయల సబ్సిడీ చెల్లించి 2 లక్షల 43 వేల 647 కుటుంబాలు లబ్ధి పొందినట్లు తెలిపారు. మధిర నియోజకవర్గంలో మహిళల ఆర్థిక సాధికారతను పెంచేందుకు ఇందిరామహిళా డెయిరీ ప్రాజెక్ట్ చేపట్టామన్నారు. ఇందులో భాగంగా 21 వేల మంది స్వయం సహాయక సంఘ సభ్యులకు రెండు పాడి గేదెలను ఇచ్చి, వారి నుండి పాలు సేకరించి, డెయిరీ ద్వారా ఆ పాలను విక్రయించడం జరుగు తుందని, ఇందిరా మహిళా డెయిరీ ద్వారా వచ్చే లాభాలు కూడా సంఘ సభ్యులకు జమ చేస్తామని అన్నారు.!!రైతు సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత కల్పించిందని, ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం ఖమ్మం జిల్లాలో లక్షా 31 వేల 760 మంది రైతులకు సంబంధించి రెండు లక్షల రూపాయల వరకు మొత్తం 912 కోట్ల 10 లక్షల రూపాయల రుణ మాఫీ చేసామని అన్నారు. పెట్టుబడి సహాయాన్ని 12 వేల రూపాయలకు పెంచి ఖమ్మం జిల్లాలో 2 లక్షల 89 వేల 31 మంది రైతుల ఖాతాలో 259 కోట్ల 74 లక్షల రూపాయలను రైతు భరోసా నిధులు జమ చేసామని డిప్యూటీ సీఎం అన్నారు. అకాల వర్షాలకు పంట నష్టపోయిన 28 వేల 407 ఎకరాలకు పది వేల రూపాయల చొప్పున పరిహారం జమ చేయడం జరిగిందని అన్నారు. యాసంగి సీజన్ లో 32 వేల 102 మంది రైతుల వద్ద నుండి 21 లక్షల 66 వేల క్వింటాళ్ల వరి ధాన్యం కొనుగోలు చేసి, 48 గంటలలోగా చెల్లింపులు చేసామని తెలిపారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ ప్రభుత్వం అందిస్తున్నదని, జిల్లాలో 47 వేల 494 మంది రైతులకు 136 కోట్ల 33 లక్షల రూపాయల బోనస్ అందించామని తెలిపారు. జిల్లాలో ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తున్న 2118 మంది రైతులకు 21 కోట్ల సబ్సిడీతో 7801 ఎకరాలలో డ్రిప్ సౌకర్యం కల్పించామని అన్నారు. ఖమ్మం నగర కార్పొరేషన్ పరిధిలో 229 కోట్లతో చేపట్టిన త్రాగునీటి సరఫరా పనులు తుది దశలో ఉన్నాయని, వైరా పట్టణంలో దాదాపు 28 కోట్లు, మధిర పట్టణంలో 17 కోట్లతో త్రాగునీటి పనులు చేపట్టామని, మధిర పట్టణంలో 128 కోట్ల అంచనాతో చేపట్టిన భూగర్భ త్రాగునీటి సరఫరా పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ కవరేజిని 5 లక్షల నుంచి 10 లక్షలకు పెంచి 163 కొత్త వ్యాధులను ఆరోగ్య శ్రీ పరిధిలోకి తెచ్చామని, జిల్లాలో 25 వేల 230 మంది రోగులకు 61 కోట్ల 86 లక్షల రూపాయల విలువ గల శస్త్ర చికిత్స లను ఆరోగ్యశ్రీ పథకం క్రింద ఉచితంగా నిర్వహించామని, 130 కోట్లతో ప్రభుత్వ వైద్య కళాశాల నూతన భవనాల నిర్మాణం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రులలో మొత్తం 2 వేల 272 ప్రసవాలు విజయ వంతంగా నిర్వహించామని, 23 కోట్ల నిధులతో 50 పడకల ఐసియు వార్డ్ నిర్మాణం జరుగుతుందని తెలిపారు. ఖమ్మం నగరాన్ని వరదల నుండి కాపాడడానికి మున్నేరు నది కిరువైపులా ప్రొటెక్షన్ వాల్ నిర్మాణానికి 525 కోట్ల 36 లక్షలతో చేపట్టగా, పనులు వేగంగా జరుపుతున్నట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలో నూతనంగా 5 వేల 298 కుటుంబాలకు రేషన్ కార్డ్ లు జారీ చేశామని అన్నారు. ఉగాది పర్వదినం నుండి ఖమ్మం జిల్లాలో తెల్ల రేషన్ కార్డులు ఉన్న 3 లక్షల 84 వేల 734 కుటుంబాలకు ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున నెలకు 66 లక్షల 64 వేల 572 కిలోల సన్న బియ్యాన్ని 748 చౌక ధరల దుకాణాల ద్వారా సరఫరా చేస్తున్నామని అన్నారు. భూ వివాదాలకు తావు లేకుండా, భూ యాజమాన్య హక్కులు పూర్తిగా పరి రక్షి ంచడానికి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక సంస్కరణగా భూ భారతి చట్టాన్ని ఏప్రిల్ 14, 2025న ప్రవేశ పెట్టిందని, మన ఖమ్మం జిల్లాలో నేలకొండపల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సుల్లో రైతుల నుండి 3 వేల 224 దరఖాస్తులను స్వీకరించి, ప్రత్యేక టీములు ద్వారా ప్రతి దరఖాస్తును పరిశీలించి, అర్హత కలిగిన దరఖాస్తుదారులందరి సమస్యలు పరిష్కరించినట్లు తెలిపారు. మధిర నియోజకవర్గంలోని బోనకల్ మండలాన్ని రెండవ పైలట్ మండలంగా ఎంపిక చేసి, రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, జూన్ 3 అంటే రేపటి నుండి తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించి, రైతులందరి సమస్యలు పరిష్కరించుటకు ఆదేశాలు జారీ చేసామని తెలిపారు. అమ్మాయి పుట్టడం అదృష్టమనే భావన కలగాలని, జిల్లా కలెక్టర్ "మా పాప మా ఇంటి మణిదీపం" అనే కార్యక్రమం చేపట్టి ఆడపిల్ల పుట్టిన ఇంటికి కలెక్టర్, జిల్లా స్థాయి అధికారులు వెళ్లి, వారికి శుభాకాంక్షలు తెలిపి, స్వీట్లు పండ్లు ఇచ్చి, వారిని సన్మానించి, ఆడపిల్ల ఔన్నత్యం తెలుపుతూ మంచి సందేశం ఇవ్వడం జరుగుతున్నదని, ఈ కార్యక్రమం పట్ల ప్రజల్లో మంచి స్పందన రావడంతో పాటు, అమ్మాయిని అబ్బాయి లతో సమానంగా పెంచాలనే భావన ప్రతి తల్లిదండ్రుల్లో కలుగుతుందని, మంచి కార్యక్రమం చేపట్టిన జిల్లా కలెక్టర్ ని డిప్యూటీ సీఎం ప్రత్యేకంగా అభినందించారు. కళ్యాణ్ లక్ష్మి ి, షాదీ ముబారక్ పథకాల క్రింద ఆడపిల్ల వివాహాల నిమిత్తం ప్రభుత్వం గత సంవత్సరంలో 5 వేల 72 మంది లబ్ధిదారులకు 50 కోట్ల 77 లక్షల 88 వేల 352 రూపాయలు పంపిణీ చేసిందని అన్నారు. కోదాడఖమ్మం నాలుగు వరుసల జాతీయ రహదారి నిర్మాణం 1583 కోట్లతో పూర్తి చేసుకున్నామని, ఖమ్మందేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ నాలుగు వరుసల జాతీయ రహదారి పనులు నాలుగు ప్యాకేజీల్లో 2925 కోట్లతో పనులు 90 శాతానికి పైగా పూర్తయినట్లు తెలిపారు. ఖమ్మం పట్టణ ముఖ ద్వారమున ఉన్న మున్నేరు నదిపై 180 కోట్లతో తీగల వంతెన నిర్మాణ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని ఖిలా రోప్ వే, పాలేరు లేక్ పార్క్, నేలకొండపల్లి బౌద్ధ స్తూపం, ఇతర పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమర వీరుల కుటుంబ సభ్యులను డిప్యూటీ సీఎం సన్మానించారు. దేశ భక్తి గేయాలపై చిన్నారులు ప్రదర్శించిన ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయి. వివిధ శాఖల ద్వారా అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమం ప్రతిబింబించేలా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పౌర సరఫరాలు, ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనారిటీ సంక్షేమ శాఖల, గృహ నిర్మాణం, రవాణ, అటవీ శాఖలకు సంబంధించిన శకటాలను ప్రదర్శించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకల సందర్భంగా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య, గ్రామీణ అభివృద్ధి, అటవీ, విద్యుత్, మైనార్టీ శాఖల ద్వారా స్టాల్స్ ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, డి.ఎఫ్.ఓ. సిద్దార్ధ్ విక్రమ్ సింగ్, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, జెడ్పీ సి.ఈ.ఓ. దీక్షా రైనా, డి.ఆర్.ఓ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా అధికారులు, ఖమ్మం ఆర్డీఓ. నరసింహా రావు, సంబంధిత అధికారులు, తెలంగాణ అమరవీరుల కుటుంబాల సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ రాజ్యంలో పేదలకు అందని ప్రభుత్వ వైద్యం..!



సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో, మధ్యాహ్నానికే ఇంటి బాట పట్టిన డాక్టర్లు

**తిరుమలాయపాలెం, జూన్ 01(ప్రభాతవార్త)**

గ్రామీణ ప్రాంతాల నిరుపేదలకు ప్రభుత్వ వైద్యం అందించాలన్న సదుద్దేశంతో పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినప్పటికీ వాటి సత్ఫలితాలు మాత్రం కానరావడం లేదు.! ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండల పరిధిలోని!!మొత్తం 02!!ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు (ప్రైమరీ హెల్త్ సెంటర్)లు ఉండగా, వీటి పరిధిలోని 11 ఉప కేంద్రాలు ఉన్నవి. వీటిలో జనాభా ప్రాతిపదికతన 06 పల్లె దావఖానలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్)లుగా ఏర్పాటు చేశారు. అయితే ప్రతి దవఖానలో ఇద్దరు ఏఎన్ఎం తో పాటు ఒక డాక్టర్!!ను ఏర్పాటు చేసినప్పటికీ, ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందని ద్రాక్షాగా మారిందనే చెప్పాలి.!

### సమయపాలన పాటించని సుబ్లేడు పరిధిలోని పల్లె దవఖాన వైద్య సిబ్బంది.!!!

!సుబ్లేడు పి.హెచ్.సి (ప్రైమరీ హెల్త్ సెంటర్), ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోని ఒక డి.డి.ఓ (డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్) ఎంబిబిఎస్ డాక్టర్ తో పాటు, మరో ఎంబిబిఎస్ డాక్టర్, ఫార్మసిస్ట్, జూనియర్ అసిస్టెంట్, ల్యాబ్ సిబ్బంది సరిపడా ఉన్నా కూడా ప్రజలకు ప్రభుత్వ వైద్యం కరువైందనే స్థానికులు చెప్తున్నారు. సుబ్లేడు పరిధిలోని మిగతా సెంటర్లు బీరోలు, బచ్చోడు, జూపెడ, కాకరవాయి,!! మహ్మదాపురం గ్రామాలలోని ఉప కేంద్రాలు ఉన్నాయి. ఉప కేంద్రాలుగా ఉన్న బీరోలు, జూపెడ, కాకరవాయి సెంటర్లను వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పల్లె దవాఖాన (ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు)గా ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే, పల్లె దవాఖానాల్లో ఇద్దరు ఏఎన్ఎంలతో పాటు రోగులకు చికిత్సలు చేసేందుకు వైద్యాధికారి హోదాలో (ఎం.ఎల్.హెచ్.పి) మల్టీ లెవల్ హెల్త్ ప్రొవైడర్ (డాక్టర్ )ను ఏర్పాటు చేశారు. ఎందుకంటే పల్లె దవాఖానాలు ఉదయం నుంచి సాయంత్రం వరకు రోగులకు చికిత్స చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వీరిని నియమిస్తే, సుబ్లేడు పరిధిలోని సెంటర్లు, సమయపాలన పాటించకుండా ఒంటిపూటకే తలుపులు మూసి ఇంటిబాట పడుతున్నారు. 24 గంటల వైద్యానికి తూట్లు పొడుస్తున్నారు. ఈ క్రమంలోనే డాక్టర్లు, సిబ్బంది విధులకు దుమ్మా కొడుతున్నారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో చూపించుకునే స్తోమత లేక పేదలు విషజ్వరాలు, డెంగీ, డయేరియా బారినపడి ప్రాణాలు వదులుతున్నారు. ఎక్కడ చూసినా 10 గంటలకు వచ్చి 12 దాటితే పల్లె దావఖానలోని వైద్య అధికారులు కనిపించడం లేదు.! దీంతో!!!కేంద్రాలు ఎక్కడ కూడా సక్రమంగా పనిచేయడం లేదనే విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. పల్లెదవఖాన వైద్యసేవలు దయనీయంగా మారాయి. అరకొర ఓపీలు, రోగుల ఆరోగ్యాన్ని మెలిపెడుతున్నాయి.

### పరీక్షలకు వచ్చే రోగులకు పరీక్షే

ప్రభుత్వం లక్షలాది రూపాయలు వెచ్చించి ల్యాబ్ పరికరాలను సుబ్లేడు దవఖానకు అందజేసింది. అందులో కొన్ని రకాల పరీక్షలు చేసేలా చర్యలు చేపట్టింది. కొన్ని పరీక్షలు ఏమి తినకుండానే చేసేవి ఉన్నందున, ఉదయాన్నే పరీక్షల కొరకు వచ్చిన కొందరు రోగులు కండ్లు కాయలు కాసేలా ల్యాబ్ సిబ్బంది కొరకు ఎదురు చూడక తప్పడం లేదు.!ఉదయం 9 గంటలకు రావలసిన ల్యాబ్ సిబ్బంది 10:30 వరకు కూడా రావడం లేదు. డాక్టర్లు, సిబ్బందీ నిర్లక్ష్యంతో రోగులు తిరిగి ఇంటి బాట పడుతున్నారు.

### సి.ఎల్ పేరుతో విధులకు దుమ్మ.. నామమాత్రం వైద్యం.!

చాలామంది డాక్టర్లు అటెండెన్స్ వేసి విధులకు దుమ్మా కొడుతున్నారు. మరికొంతమంది ఓపీలను కూడా క్రింది స్థాయి సిబ్బందికి అప్పగించి మధ్యాహ్నానికే వెళ్లిపోతున్నారు. మరికొందరు సి.ఎల్ అని చెప్పి!!!సెలవు అని పెట్టకుండా, హాజరు పట్టికను ఖాళీగా ఉంచి, అన్ని రోజుల హాజరును హాజరు పట్టికలో కరప్షన్ చేసి రెగ్యులర్ గా విధులకు వస్తున్నట్టు చూపిస్తున్నారనే ఆరోపణలు కూడా వినిపిస్తున్నాయి. వచ్చిన రోగులు ఉన్న సిబ్బందిని డాక్టర్లు ఎక్కడికి వెళ్లారు.? అని అడిగితే, మీటింగుల పేర్లు, సి.ఎల్ పేర్లు చెప్పి తప్పించుకుంటున్నారు. అసలే సీజనల్ వ్యాధుల ప్రభావంతో డెంగీ, డయేరియా, విషజ్వరాలు బారిన పడిన రోగులు సరైన వైద్యం అందక నరకం అనుభవిస్తున్నారు. కొందరు విధిలేని పరిస్థితుల్లో ప్రయివేటు ఆస్పత్రుల తలుపు తడుతుండగా.. మరికొందరు దేవుడిమీద భారమేసి ఇంటికే పరిమితమవుతున్నారు. రాత్రిపూట ప్రసవాలకొచ్చే గర్భిణులు, క్షతగాత్రుల పరిస్థితి అగమ్యగోచరంగా మారుతోంది. విలేజ్ హెల్త్ క్లినిక్ లోని పలువురు సిబ్బంది సేవలకు స్వస్తి చెబుతున్నారు. ఇటీవల కాలంలో కొందరు ఒంటిపూట కూలీలకు వెళ్లిన వారు కూడా ఉన్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

### పొంచి ఉన్న విష జ్వరాల ప్రమాదం.!

వాతావరణ పరిస్థితులు మారడంతో ఇటీవల కురుస్తున్న వర్షాల కారణంగా దోమలు విజంభిస్తున్నాయి. దీంతో ప్రజలు డెంగీ, డయేరియా, విష జ్వరాలు మొదలవుతున్నాయి. వైద్య అధికారులతో పాటు సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో, పేద రోగులు ప్రైవేట్ ఆస్పత్రుల్లో చూపించుకునే స్తోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. చివరకు ఆర్ఎంపీలను ఆశ్రయిస్తూ..ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. ఇలాంటి ఘటనే ఇటీవల కాకరవాయిలు పరిధిలో చోటు చేసుకుంది.

### బీరోలు పల్లెదావఖానలో ఖాళీగా ఉన్న డాక్టర్ కుర్చీ

సుబ్లేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు పల్లెదవఖాన, ప్రాథమిక ఉప కేంద్రాలలోనూ ఇదే పరిస్థితి. డాక్టర్లు, ఏఎన్ఎంలు విధి నిర్వహణ గాలికొదిలేయడంతో రోగుల ప్రాణాలు గాల్లో దీపంలా కొట్టుమిట్టాడుతున్నాయి. అధిక మొత్తంలో డబ్బులు వెచ్చించి ప్రయివేటు వైద్యం చేయించుకోలేక, ప్రభుత్వ ఆస్పత్రుల్లో అరకొర వైద్యం పొంది ఉపశమనం పొందలేక అల్లాడిపోతున్నారు. సుబ్లేడు పరిధిలోని రోగులకు అందుతున్న వైద్య సేవలు.. రోగుల పరిస్థితులను మండల ఖివార్తకి రిపోర్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించింది. మండల పరిధిలోని సుబ్లేడు, బీరోలు, బచ్చోడు, జూపెడ, కాకరవాయి గ్రామాలలో శనివారం మధ్యాహ్నం 02.30 గంటలకు డాక్టర్లు, ఎం.ఎల్.హెచ్.పి.లు, ఏ.ఎన్.ఎం లు ఎవ్వరూ లేరు. ఇందులో కొందరు మీటింగులకు వెళ్లారని ఆశాలు చెప్పున్నప్పటికి, మీటింగ్ ఎక్కడ అనేది మాకు చెప్పలేదని అసలు విషయాన్ని దాస్తున్నారు. మిగిలిన కొందరి వైద్య అధికారుల అడ్రస్ మాత్రం పత్తా లేకుండాపోయింది.!

### మంత్రి మాటలూ బేఖాతరు.!

తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మెరుగైన వైద్య సేవలు అందించాలి అని చెప్పిన, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాటలను మండల వైద్యులు బేఖాతరుచేస్తున్నారు. గతంలో ఆయన మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన సందర్భంగా, వైద్య సేవలపై ఆరా తీశారు. రికార్డులు, మందుల స్టాక్ పరిశీలించారు. క్షయ సంబంధిత కేసులు, జాతీయ ఆరోగ్య కార్యక్రమాల ప్రగతి, ఇతరత్రా విషయాలు తెలుసుకున్నారు. ఫీవర్ సర్వే, దోమలతో కలిగే వ్యాధులను ప్రజలకు వివరించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు చేయించేలా కృషి చేయాలని సూచించారు. ఎం.ఎల్.హెచ్.పి, డాక్టర్లు!!!, సూపర్వైజర్లు, ఏ.ఎన్.ఎం లు, సకాలంలో విధులకు హాజరై పేద ప్రజల కు అందుబాటులో ఉండాలని సూచించినా.. వైద్య అధికారుల తీరులో ఏ మాత్రం మార్పు కనిపించడంలేదు.!ప్రజల సొమ్మును జీతాలుగా తీసుకుంటున్న ప్రభుత్వ ఉద్యోగులు, ఇలా ప్రజలకు అందుబాటులో ఉండకుండా ఇష్టానుసారంగా విధులు నిర్వహిస్తున్న వారిపై, ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి పల్లె దవాఖానాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రులపై జిల్లా ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్ దృష్టి సారించాలని స్థానికులు డిమాండ్ చేస్తూ, అధికారుల కళ్ళుగప్పి వంటి పూట విధులకు హాజరవుతు వైద్య అధికారులు విధులనుండి బహిష్కరించాలని వారు కోరుతున్నారు.

## పవన్ వీడియోను స్టేటస్ పెట్టుకున్నాడని లిస్టులో పేరు ఊస్ట్ చేసిన ఇందిరమ్మ కమిటీ

**తిరుమలయపాలెం, జూన్ 02 (ప్రభాతవార్త):**



పవన్ కళ్యాణ్ వీడియోలను వాట్స్ అప్ స్టేటస్ పెడుతున్నాడనే నేపంతో ఇందిరమ్మ ఇల్లు రానివ్వలేదని వాపోతున్నాడు ఓ నిరుపేద గిరిజన యువకుడు గుగులో అరుణ్ . బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండల పరిధిలోని మేకల తండా గ్రామపంచాయతీ, కుక్కల తండా గ్రామానికి చెందిన గుగులోత్ అరుణ్ (26) నిరుపేద గిరిజన యువకుడు, తను అభిమానించే సినీ హీరో, జనసేన పార్టీ అధినేత, ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం, కొణిదెల. పవన్ కళ్యాణ్ వీడియోలను వాట్సాప్ స్టేటస్ లో పెట్టుకుంటున్నాడనే నేపంతో, కుక్కల తండా గ్రామానికి చెందిన ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు, కాంగ్రెస్ నాయకులు..బాణోత్.బాపు, బాణోత్.రమేష్, బాణోత్.మమత, భూక్యా. సత్యవతి, బోడ.బాలాజీ వీరందరూ కావాలనే తనకు ఇందిరమ్మ ఇల్లు రానివ్వలేదని, బాధితుడు అరుణ్ ఆరోపించాడు. గ్రామపంచాయతీ చూపించిన మొదటి లిస్టులో పేరు ఉండగా, దానిని తొలగించి మరో లిస్టు తయారు చేశారని, వ్యవసాయ భూమి, ఇల్లులు ఉన్నవారికి ఇందిరమ్మ ఇల్లులు ఇస్తున్నారని బాధితుడు ఆరోపించాడు. అరుణ్ తల్లి,దండ్రులు తన చిన్నతనంలోనే మరణించారని, గ్రామ పెద్దల సమక్షంలోనే అరుణ్ కు వివాహం చేశారని, ఆ విషయం ఇంద్రమ్మ కమిటీలో ఉన్న ప్రతి ఒక్కరికి తెలుసునని, అయినా కూడా కనికరం చూపకుండా కేవలం పవన్ కళ్యాణ్ వీడియోలు పెడుతున్నాను అనే కారణంతో కక్షపూరితంగా ఇందిరమ్మ ఇండ్ల లిస్టులో పేరు తొలగించారని బాధితుడు ఆరోపించారు. తనకు ఉండేందుకు ఇల్లు లేకపోవడంతో,

## అటవీ సిబ్బందిపై దాడులు చేస్తే సహించేది లేదు

- అడవిపై గొత్తికోయలకు ఎలాంటి హక్కు లేదు
- 34 కుటుంబాల చేతిలో 400 ఎకరాల అటవీ భూమి ఆక్రమణ
- విలేఖరుల సమావేశంలో డివిజన్ ఫారెస్టు అధికారి కోటేశ్వరరావు

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 2 – ప్రభాతవార్త:**

ఫారెస్ట్‌పై గొత్తికోయలకు ఎటువంటి హక్కు లేదని, ఫారెస్ట్ సిబ్బందిపై దాడులు చేస్తే సహించబోమని డివిజన్ ఫారెస్టు అధికారి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. సోమవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... చత్తీస్‌గఢ్ రాష్ట్రంలో ఫారెస్ట్‌ను ఒక్క ఇంచు కూడా కబ్జా చేయలేరని, కానీ మన రాష్ట్రంలో మాత్రం అక్రమంగా వచ్చి అడవిని ఆక్రమించుకొని చెట్లు నరికేస్తున్నారన్నారు. ఫారెస్ట్ కు గొత్తి కోయలు క్యాన్సర్ లా తయారయ్యారని, 34 కుటుంబాల చేతిలో 400 ఎకరాల అటవీ భూమి ఆక్రమణలో ఉందని అన్నారు. చత్తీస్ఘడ్ రాష్ట్రానికి చెందిన గొత్తికోయలు మన తెలంగాణరాష్ట్రంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అటవికి ఒక క్యాన్సర్లా తయారయ్యారని, కొత్తగూడెం డిబిజన్ రామవరం రేంజ్ పరిధిలోని జగ్గారం కంపార్ట్ నెంబర్ 9లో గొత్తికోయల సుమారు 400 ఏకరాల ఫారెస్టు భూమిని ఆక్రమించి పోడు కట్ సాయం చేస్తున్నారని, అపేరియా పరిధిలో 34 కుటుంబాలు ఉన్నాయన్నారు. ఒక్కో కుటుంబానికి 30 నుంచి 40 ఎకరాల అటవీ భూమిని వారి అధీనంలో ఉన్నాయని, వారికిఫారెస్టు భూమిపై చట్టపరంగా ఎటువంటి హక్కు లేదని, అసలు వారు నివసించడానికి అర్హత లేదని, వారికి కొంతముంది రాజకీయ నాయకుల సహా య సహకారాలు అందిస్తున్నారని అన్నారు. ఇలా చేయడం



వలన విలువైన అటవీ సంపదతోపాటు వందల ఎకరాల భూమి అన్యాక్రాంతమైందని దీనికి ప్రజలు, రాజకీయ నాయయలు ప్రతి ఒక్కరూ సహాయ సహకరాలు అందించాలని కోరారు. గొత్తికోయలు అక్కడ నివాసం ఏర్పరచులోని తరచూ అడలిలో ఉన్న చెట్లను గురయతూ ఆ ప్రాంతమంతా తదు గుప్పిట్లోకి తెచ్చుకోవాలని రకరకాల కార్యకలాపాలు సాగిస్తున్నారన్నారు. అసలు వారు ఉండేది అక్రమ నివాసమని పైపెచ్చుగా విప్పపువ్వు తయారు చేయడం అర్ధరాత్రి అయ్యిందంటే అంత వులను వేటాడటం స్థానిక ఫారెస్ట్: నిబ్బందిపై దాడులు చేయడం వంటి చట్టవ్యతిరేకమైన చర్యలకు పాల్పడి తే వారిపై చట్టపరంగా చర్యలు తీసుయంటామని హెచ్చరించారు, చట్టపరంగా అ ప్రాంతాన్ని ఖాళీ చేయాలని గొత్తికోయలకు ఫారెస్టు నుంచి నోటీసులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. నెలరోజుల వ్యవధిలోనే ఫారెస్ట్ అధికారులపై మూడు సార్లు దాడి చేశారని, దాడికి పాల్పడిన 9 మంది పై కేసు నమోదు చేయడం జరిగిందిని తెలిపారు. అడవిని కాపాడుబోవడం కోసం ఫారెస్టు అధికారులు చేస్తున్న ప్రయత్నండం పోలీన్ ఎక్చేంజ్ ప్రజలు సహకరించి ఇది మన అడవిని మగమే కాపాడు కోవాలనే ఆలోచన ప్రతి ఒక్కరిలో కలగాలని అప్పుడే ఫారెస్టు మాటవాలకు రక్షణ కల్పించినవారద వుతామన్నారు. ఈ విలేకరుల సమావేశంలో రేంజర్ల శ్రీనివాసరావు, ఆర్వోలు వెంకటేశ్వరరావు మారన్, ప్రసాద్ కళ్యాణ్ రాము తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తులన్నీ కేసీఆర్ కుటుంబానివి

- అప్పులు రాష్ట్ర ప్రజలవి...
- సన్నబియ్యం పథకం అమలుచేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం
- సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**తల్లాడ, జూన్ 02, ప్రభాతవార్త**

అబద్దపు హామీలతో విద్యార్థుల ఆత్మబలిదానాలతో అధికారంలోకి వచ్చిన కేసీఆర్ పది సంవత్సరాల్లో ఆస్తులన్నీ కుటుంబాలకు సమకూర్చి అప్పులను రాష్ట్ర ప్రజలపై భారం మోపారని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ధ్వజమెత్తారు. మండల పరిధిలోని బిల్లుపాడు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ళ శంకుస్థాపన చేసిన అనంతరం పాఠశాల ఆవరణలో సరస్వతి విగ్రహానికి పూజలు చేసిన అనంతరం కాంట్రాక్టర్ జక్కంపూడి కిషోర్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాకముందు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా తెలంగాణ ఇస్తే దళితులకు మూడెకరాలు, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు, పేదలకు నివాస గృహాలు కల్పిస్తామని తద్వారా బీఆర్ఎస్ పార్టీను కూడా కాంగ్రెస్‌లో విలీనం చేస్తానని సోనియాకు హామి ఇచ్చి, తెలంగాణలో పది సంవత్సరాలు దొరల పాలన చేసి రాష్ట్రంలో ఏడు లక్షల



కోట్ల అప్పులు చూపించారని ఆరోపించారు. రేవంత్ ముఖ్యమంత్రి అయ్యాక అప్పులున్నా అభివృద్ధి పనులను ఒక్కొక్కటిగా ప్రజల ముందుకు తీసుకువచ్చి దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పథకం అమలుచేస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ఇస్తే పథకాలు మంజూరవుతాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించగా పాఠశాలకు మంజూరైన దుస్తులను ఎమ్మెల్యే విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మహిళలు ఎమ్మెల్యేకు హారతులు పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ సురేష్‌కుమార్, ఎంపిడిఓ ఏ. సురేష్‌బాబు, దగ్గుల రఘుపతిరెడ్డి, ఎస్సై ఎన్. వెంకట కృష్ణ, దుండేటి వీరారెడ్డి, ఏఈ షేక్ ఆస్మా, ఏపిఎం అశోక రాణి, సుభద్ర, రాయల రాము, సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, జక్కంపూడి శేఖర్, సామినేని రామప్పారావు, అడపా అనిల్, దిరిశాల సత్యనారాయణ, దిరిశాల వెంకట రామయ్య, గుర్రం శ్రీను, పైడిపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాళులు

**తల్లాడ, జూన్ 02, ప్రభాతవార్త :** ఇటీవల ఓ దినపత్రికలో పనిచేస్తున్న దాసరి శ్రీనివాసరావు సతీమణి శోభారాణి మృతి చెందగా సోమవారం దశదిన కర్మ కావడంతో సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి దయానంద్, మాళోతు రాందాస్ నాయక్‌లు శోభారాణి చిత్రపటానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా శోభారాణి మరణానికి గల కారణాలను ఎమ్మెల్యే కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ధైర్యంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అనారోగ్యంతో బీఆర్ఎస్ కార్యకర్త మృతి.!

**తిరుమలాయపాలెం, జూన్ 02 (ప్రభాతవార్త):**



సోమవారం ఆరోగ్యంతో హస్నాబాద్ గ్రామానికి చెందిన పల్లె వెంకటేష్ (32) మృతి చెందాడు. గత కొద్ది రోజులుగా వరంగల్ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడికి భార్య పియాంక, ఇద్దరు పిల్లలు పాప,బాబు ఉన్నట్లు తెలిపారు. మృతుడు వెంకటేష్ తెలంగాణ తెచ్చిన వ్యక్తిగా కే.సీ.ఆర్ ను ఎంతో ఇష్టపడతాడని, అంతేకాకుండా బి.ఆర్.ఎస్ ప్రతి కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటాడని గ్రామస్తులు తెలిపారు. వెంకటేష్ బతుకుతాడేమోనన్న ఆశలతో, ఉన్న డబ్బుతో కాక, కొంత అప్పుచేసి ఆసుపత్రిలో వైద్యం చేసినప్పటికీ అతనిని కాపాడుకోలేకపోయామని, ప్రస్తుతానికి దహన సంస్కారాల ఖర్చులకు గ్రామస్తులే ఆర్థిక సాయం అందించారని తెలిపారు.

## 108 కేజీల బెల్లం, 40 కేజీల పటిక పట్టివేత..

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 2 – ప్రభాతవార్త:**



లక్ష్మీదేవిపల్లి మండలం దుబ్బతండా గ్రామానికి చెందిన అజ్మీర గణేష్ నాటుసారా తయారీకి వాడు ముడి పదార్థాలు అయినా బెల్లం, పటికలను రవాణా చేస్తున్నాడన్న కచ్చితమైన సమాచారం మేరకు హేమచంద్రపురం వద్ద వాహన తనిఖీలు నిర్వహించిన కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ టీం ఆటోలో తరలిస్తున్న (108) కేజీల బెల్లం, (40)కేజీల పటిక, (05) లీటర్ల నాటుసారాయి పట్టుకుంది. గత కొంత కాలంగా అజ్మీర గణేష్ నాటుసారాయి ముడిపదార్థాలు కొనుగోలు చేసి ఆటోలో తీసుకొని అటవీ ప్రాంతంలో బట్టీ పెట్టి నాటుసారా తయారు చేసి చుట్టు ప్రక్కల గ్రామాలలో అమ్మకాలు జరుపుతున్నాడని, అతని మీద కేసు నమోదు చేసి అతని వద్ద నుంచి బెల్లం, పటిక, నాటుసారా, ఆటో స్వాధీనం చేసుకున్నట్లు డిటిఎఫ్ ఎస్ ఐ గౌతమ్ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎక్సైజ్ సిబ్బంది రామకృష్ణ గౌడ్, హబీబ్ పాషా, గురవయ్య, సుమంత్, శ్రావణి, పార్థసారథి పాల్గొన్నారు.

## వానాకాలం సాగుపై రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ రైతులంతా హాజరు కావాలి

- కామేపల్లి ఏవో బి.తారా దేవి

**కామేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త:**



కామేపల్లి రైతు వేదికలో రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ను మంగళవారం ఉదయం 10 గం టలకు నిర్వహిస్తున్నట్లు మండల వ్యవసా య అధికారి బి.తారా దేవి సోమవారం తెలిపారు. వానాకాలం సాగుకు అనుకూల మైన వరి సన్న రకాలైన వంగడాలు, వానా కాలానికి వ్యవసాయ వాతావరణ ముందస్తు సూచనలు అనే అంశం పై రైతులకు శాస్త్రవేత్తలు సలహాలు,సూచ నలు చేస్తారని తెలిపారు.రైతులు ఈ అవ కాశాన్ని ఉపయోగించు కోవాలని కోరారు. సందేహాలను కూడా నివృత్తి చేసుకోవచ్చు అన్నారు.మండల పరిధిలోని రైతులంద రూ ఈ కాన్ఫరెన్స్ కి విధిగా హాజరు కావా లని ఆమె కోరారు.

## భద్రాచలంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**





భద్రాచలం పట్టణం లోని సోమవారం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐటిడిఏ కార్యాలయంలో ఐటిడిఏ పీవో బి.రాహుల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రం కోసం జరిగిన పోరాటాలు, సాధించుకున్న విజయాలను వివరించారు. ప్రభుత్వం రాష్ట్ర చేపట్టే కార్యక్రమాల గురించి వెల్లడించారు. ప్రథమ శ్రేణి న్యాయస్థానం న్యాయమూర్తి శివనాయక్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు, అదేవిధంగా ఏఎస్పీ కార్యాలయంలో ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కే.దామోదరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంకు సంబంధించిన కార్యాలయం (తానీషా కళ్యాణ మండపం)లో కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదే విధంగా భద్రాద్రి దేవస్థానంలో ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహింపజేశారు. తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ జగదీశ్వరప్రసాద్, పట్టణ పోలీసు స్టేషన్‌లో సీఐ నాగరాజు, ప్రత్యేక జైలు నందు జైలర్ జిడుగు ఉపేందర్, విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ కార్యాలయంలో డీఈ జీవన్‌కుమార్, ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో డీఎం తిరుపతి, బాలికోన్నత పాఠశాలలో ఎంఈవో టీ.రమా, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నందు ట్రాఫిక్ ఎస్సై తిరుపతిరావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్



శాఖ కార్యాలయంలో సీఐ రహీమున్నీసాబేగం, రవాణా శాఖ కార్యాలయం నందు ఎంవీఐ వెంకట పుల్లయ్యలు, అగ్నిమాపక శాఖ కార్యాలయంలో ఎస్ఎఫ్‌వో జీ.శ్రీనివాస్, గ్రామపంచాయతీ కార్యాలయంలో శ్రీనివాసరావు, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా టీఎన్‌జీవోస్ కార్యాలయంలో ప్రెసిడెంట్, సెక్రటరిలో డెక్కనరసింహారావు, గగ్గూరి బాలకృష్ణలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా .. ఆల్ పెన్షనర్ కార్యాలయం నందు డివిజన్ అధ్యక్షుడు బండ వెంకటేశ్వర్లు, ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో అధ్యక్షుడు జీ.భూషణరావులు, వివిధ యూనియన్ సంఘ నాయకులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.




## జెఈఈ అడ్వాన్సుడ్ పరీక్షల్లో మెరిసిన భద్రాచలం గిరిబిడ్డలు

**భద్రాచలం, ప్రభాతవార్త :**

జేఈఈ అడ్వాన్సుడ్ పరీక్షా ఫలితాల్లో భద్రాచలం గిరిజన గురుకుల (సీవోఈ) గిరి బిడ్డలు అద్వితీయమైన ప్రతిభ చాటి ఉన్నత ర్యాంకులు సాధించారు. కళాశాలలో ఎంపీసీ గ్రూప్ చదివిన భూక్య దివ్య ఎస్.టి ర్యాంక్ 1030,జరుపుల స్వాతి ఎస్.టి ర్యాంక్ 1852 సాధించినట్లు భద్రాచలం గిరిజన గురుకుల కళాశాల ప్రిన్సిపల్ ఏ.పద్మావతి తెలిపారు. మరో ఐదుగురు విద్యార్థినీలకు బానోతు భవ్య శ్రీ 696, శ్యామల శ్రీవన్య 1333, గుగులోతు అక్షయ 2149, మాలోతు రీతిక 2159, బానోతు సౌజన్య 2699 ప్రిపరేటరీ ర్యాంకులు సాధించినట్లు వెల్లడించారు. గిరిజన గురుకుల ఉన్నతాధికారుల సూచనలు, భద్రాచలం ఐటీడీఏ పీవో బి. రాహుల్ ఐఏఎస్ నిరంతర పర్యవేక్షణ, గత ఆర్సీఓ కె. నాగార్జున రావు, ప్రస్తుత ఆర్సీఓ అరుణ కుమారి ప్రోత్సాహం, నిష్ణాతులైన అధ్యాపకుల తర్ఫీదు వలన పిల్లలు ఉన్నత స్థాయి ర్యాంకులు సాధించడానికి దోహద పడిందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ వ్యాఖ్యానించారు. అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలను ఈ సందర్భంగా అభినందించారు.

## దుమ్ముగూడెంలో ఘనంగా ఆవిర్భావ దినోత్సవం

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**





తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని సోమవారం దుమ్ముగూడెం మండలంలో ఘనంగా నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం వద్ద ఇంచార్జ్ తహసిల్దార్ జగదీశ్వర ప్రసాద్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఇంచార్జ్ ఎంపీడీవో రామకృష్ణ, పోలీస్ స్టేషన్ వద్ద సీఐ అశోక్‌కుమార్, ఎమ్మార్సీ వద్ద ఎంఈవో సున్నం సమ్మయ్య జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే దుమ్ముగూడెం మండలంలోని వివిధ ప్రభుత్వ కార్యాలయాలు, పీహెచ్‌సీల వద్ద జాతీయ జెండాను అధికారులు ఆవిష్కరించారు. లక్ష్మీనగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించడానికి రాష్ట్రంలోని వివిధ వర్గాలు, ప్రజలు చేసిన పోరాటాలను నాయకులు గుర్తు చేసుకున్నారు.

**-పర్ణశాలలో**

దుమ్ముగూడెం మండలం ప్రముఖ పుణ్యక్షేత్రం పర్ణశాలలో దేవాదాయ అధికారుల ఆదేశాల మేరకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆలయం వద్ద జాతీయ జెండాలను అలంకరించారు.

## తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవం

**చర్ల, ప్రభాతవార్త :**



చర్ల మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ 12వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చర్ల మండల అధ్యక్షులు ఆవుల విజయభాస్కర్ రెడ్డి జాతీయ పతాకం జండా ఆవిష్కరణ చేశారు. ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో టీపీసీసీ మెంబర్ నల్లపు దుర్గ ప్రసాద్, ఆవుల పుల్లారావు, ఆవుల శ్రీనివాసరావు, పి ఏ సి ఎస్ అధ్యక్షులు పరుచూరి రవికుమార్, మార్కెట్ కమిటీ ఛైర్మన్ ఇరప శ్రీనివాసరావు, మండల మహిళ అధ్యక్షులు మడకం పద్మజ, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్యామల సీత,కొండేపూడి భాస్కరరావు,విజయ్ నాయుడు, మేడి చర్ల కుమార్, తాటి రామకృష్ణ,చింతూరి రజనీకాంత్,కడేమ్ లోహిత్, కోడిరేక్కల నాగరాజు, పంజా సురేష్ కుమార్, గొర్ల మధు, మునిగల వెంకన్న, పూజారి రమణయ్య, ఇరప సీతారత్నం, గుడపాటి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి ప్రదర్శనకు బూర్గంపహాడ్ ఉపాధ్యాయుడు మోహన్

**బూర్గం పహాడ్,జూన్ 3, ప్రభాతవార్త:**



హైదరాబాద్ లో రాష్ట్ర స్థాయి విద్యా పరిశోధన శిక్షణ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల అభివృద్ధిలో వివిధ అభ్యసన పద్ధతులపై (బెస్ట్ ప్రాక్టీస్) నిర్వహించిన ఉత్తమ ప్రదర్శనకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొరంపల్లి బంజర్ ఉపాధ్యాయుడు తేజావత్ మోహన్ ఎంపిక అయ్యారు.రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి నూతన అభ్యసన ప్రక్రియ ప్రదర్శనలకు సంబంధించి ఉత్తమ ప్రదర్శనగా ఎంపికైన డా.మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి కేంద్రం హైదరాబాద్ శిక్షణ కేంద్రం రాష్ట్రము లోని మండల విద్యాశాఖ అధికారుల శిక్షణ తరగతులందు ప్రదర్శించడం జరిగింది.ఈ సందర్భంగా బూర్గంపాడు మండలం నుండి ఎన్నికైన ఉపాధ్యాయుడు తేజావత్ మోహన్ ను మండల విద్యాశాఖ అధికారి యదుసింహరాజు,పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఆదినారాయణ, ఉపాధ్యాయ బృందం ,ఎపిసి ఛైర్ పర్సన్ నాగమణి,గ్రామస్తులు అభినందించారు.

## మెరిట్ విద్యార్థులు తల్లిదండ్రులకు ఘన సన్మానం

**సారపాక ,జూన్ 3,ప్రభాతవార్త:**



బూర్గం పహాడ్, భద్రాచలం మండలంలోని పదవ తరగతి, ఇంటర్మీడియట్ లో మెరిట్ మార్కులు 90 సాధించినటువంటి సుమారు 30 మంది ముస్లిం విద్యార్థిని విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు సన్మాన కార్యక్రమమును ఐటిసి ముస్లిం ఎంప్లాయిస్ సారపాక అనోడ్ స్కూల్ ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసినటువంటి ఐటిసి వెల్ఫేర్ ఆఫీసర్ రామారావు , హెచ్ ఆర్ మేనేజర్ సౌరవ్ ముఖర్జీ, మణుగూరు ఎక్సలెంట్ విద్యా సంస్థల కరస్పాండెంట్ యూసఫ్, బూర్గంపహాడ్ న్యూ సెంచరీ స్కూల్ కరస్పాండెంట్ ఆసిక్ లైక్, టి ఎమ్ ఆర్ ఈ ఐ ఎస్ సారపాక ఉమెన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ జర్సుల జ్యోతి , అనోడ్ స్కూల్ కరస్పాండెంట్ మొహమ్మద్ సల్మా తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ చదువు ద్వారా పిల్లలు తమ బంగారు భవిష్యత్తుని ఏ విధంగా తీర్చిదిద్దుకోవాలో సూచనలు ఇచ్చారు. ముస్లిం సామాజిక వర్గం పిల్లలు చదువుకోవడం వల్ల అభివృద్ధిని సాధించాలి అన్న సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు కార్యక్రమం నిర్వాహకులు తెలియ చేశారు.

## చర్ల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చర్ల, ప్రభాతవార్త ::**



చర్ల బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఆ పార్టీ కార్యాలయంలో సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయ జెండాను పార్టీ సీనియర్ నాయకులు పోలిన రామచంద్రరావు ఆవిష్కరించారు. అనంతరం చర్ల టౌన్‌లో జై తెలంగాణ జై కేసీఆర్ నినాదాలతో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ ఐనవోలు పవన్ కుమార్, మాజీ ఎంపీపీ గీద కోదండరామయ్య, బీసీ సెల్ అధ్యక్షులు గోరింట్ల వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు కోంభతిని రాము, మండల మహిళా ఉపాధ్యక్షురాలు సౌజన్య, మండల యూత్ అధ్యక్ష కార్యదర్శులు అంబోజీ సతీష్, కుప్పాల నిరంజన్, పార్టీ సీనియర్ నాయకులు పోలిన రామచంద్రరావు, దొడ్డి సూరిబాబు, తోటపల్లి మాధవరావు, గొర్ల రాజబాబు, ఏనుటి జనార్ధన్, దినసరపు భాస్కర్ రెడ్డి, బత్తుల వీరన్న, పంజా రాజు, తడికల బుల్లెబ్బాయి, తెల్లం లక్ష్మీనారాయణ, కారం కన్నారావు, ఎడ్ల రామదాసు, బీర జయమ్మ, రాట్నల శ్రీరాంమూర్తి, కట్టం కన్నారావు, సంతపూరి సతీష్ ,తూమ్ విజయ్ దుర్గాప్రసాద్ (పండు),గంపల రమేష్, యన్నమూరి సృజన్, గాదంశెట్టి కిషోర్, కుక్క దప్పు సాయి, గుంమ్మల నరేంద్ర, గుంమ్మల ముత్యాలు, మెంతుల నాగరాజు, మైప వెంకటేశ్వర్లు, సిద్ది సంతోష్, సిద్ది కిరణ్, ఆర్ఎంపి రాజు, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో 40 కుటుంబాలు చేరిక

**చర్ల, ప్రభాతవార్త :**

భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చర్ల మండలం, గుంపినగూడెం, గోపల్లి గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, కాంగ్రెస్ పార్టీలోకి 40 కుటుంబాలు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు మరియు చర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పోలిన లంక రాజు, ఇర్పా వసంత్ సమక్షంలో చేరారు. రాష్ట్ర ప్రభుత్వం, ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల నాయకులు, పొట్లూరు బ్రహ్మానందరెడ్డి బోళ్ల వినోదు, గోసుల మురళి, ఆలం ఈశ్వర్ కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, యూత్ కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా మండల కోఆర్డినేటర్ రుంజారాజా పాల్గొన్నారు.

## నేటి నుంచి భూభారతి సదస్సులు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఈ నెల 3వ తేదీ నుంచి 20 తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు దుమ్ముగూడెం మండలం లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించబడతాయని దుమ్ముగూడెం తహసిల్దార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అట్టి సదస్సులలో రెవెన్యూ సిబ్బంది ద్వారా ఆయా గ్రామ పంచాయతీలలో నిర్ణయించిన తేదీ ప్రకారం పట్టా భూములు, పాసుపుస్తకం తదితర భూ సమస్యల గురించి దరఖాస్తులు స్వీకరించబడతాయని, అందుకు సంబంధించిన నింపవలసిన దరఖాస్తులు అక్కడే ప్రభుత్వం( రెవెన్యూ శాఖ వారి) ద్వారా అందించబడతాయని అన్నారు. పట్టదారులు వారి భూమికి సంబంధించిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు.

# ఏరియాలో తెలంగాణ రాష్ట అవతరణ దినోత్సవ వేడుకలు

## - పాల్గొన్న ఏరియా జీఎం శాలెంరాజు



**రుద్రంపూర్, జూన్ 2 – ప్రభాతవార్త:**
సింగరేణి కొత్తగూడెం ఏరియాలో 11వ తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిఎం ఆఫీస్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన జాతీయ పతాక ఆవిష్కరణను జాతీయ గేయాన్ని ఆలపిస్తూ ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు ముఖ్య అతిధిగా విచ్చేసి ఆవిష్కరించారు. అనంతరం రుద్రంపూర్ మార్కెట్ సెంటర్లో ఉన్న అమరవీరుల స్తూపం వద్ద తెలంగాణ అమరవీరులకు నివాళులుఅర్పించారు. అదే విధంగా తెలంగాణతల్లికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలకు పూల మాలలు వేసి అలంకరించారు. అలాగే అమరవీరుల స్తూపం నుండి ప్రగతి వనం వరకు తెలంగాణ రన్ ప్రారంభించడం జరిగింది. అంతకు ముందు గనులపై మరియు డిపార్ట్మెంట్లలో పిఓలు, ఏజెంట్, మైన్/డిపార్ట్మెంట్ అధిపతులు జాతీయ పతాక ఆవిష్కరణ చేసి మరియు జాతీయ గేయాన్ని ఆలపించారు. ప్రగతివనం ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ.. ముందుగా తెలంగాణ రాష్ట్రం సాధించుకొని పదకొండు (11) సంవత్సరాలు పూర్తి చేసుకొని అభివృద్ధి పదంతో పనేండవ (12) సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఎంతో మంది అమరవీరుల త్యాగఫలం వల్లే తెలంగాణ రాష్ట్రం సాకారమైనది అని అన్నారు. సి ఎండి ఎన్. బలరాం దిశా నిర్దేశానుసారం మన రాష్ట్రంలోనే మన సంస్థ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందన్నారు అలాగే ప్రగతివనం నందు ఏర్పాటు చేసిన వివిధ రకాల స్టాల్స్ ను ప్రారంభించడం జరిగింది. అదే విధంగా తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదకొండు సంవత్సరాలు పూర్తి చేసుకొని పనేండవ సంవత్సరంలో అడుగు పెడుతున్న సందర్భంగా ప్రగతివనం రుద్రంపూర్ నందు సాయంత్రం ఏడు గంటల నుండి వివిధ రకాల సంస్కృతిక కార్యక్రమాలను అలాగే ఉత్తమ ఉద్యోగిగా ఎంపికైన జక్కుల గట్టయ్య, సాంప్లింగ్ మజ్దూర్, ఆర్.సి.హెచ్.పి గారిని సన్మానించడం జరిగింది. అలాగే సెంట్రల్ ఫంక్షన్ కార్పొరేట్ నందు ఉత్తమ ఉద్యోగిగా పానుగంటి రాంబాబు, జనరల్ అసిస్టెంట్, జే.వి.ఆర్.ఓ.సి.॥ గారిని సంస్థ చైర్మన్ గారిచే సన్మానం జరుగునని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏరియా సేవా ప్రెసిడెంట్ జి మధురవాణి షాలేం రాజు, ఎస్ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, గుర్తింపు సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వట్టికొండ.మల్లికార్జున్, ప్రాతినిధ్య సంఘం ఐ.ఎన్.టి.యు.సి ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, సింగరేణి అధికారుల సంఘం కొత్తగూడెం ఏరియా జనరల్ సెక్రెటరీ ఉపేందర్, అధికారులు సిహెచ్ రామకృష్ణ, కే హనా సుమలత, కే సూర్యనారాయణ రాజు, బి.రవీందర్, బి.శివకేశవరావు, ఎన్ యోహాను, టి. సత్యనారాయణ, ఎం. వెంకటేశ్వర్లు, మదన్మోహన్, బి. మాధవ్, కే. శేష శ్రీ, ఎం మురళి, బి.తౌరియా, యూ అభిలాష్, సేవా సెక్రటరీ వై అనిత, జిఎం కార్యాలయ ఫిట్ సెక్రటరీలు కే. సౌజన్య, సిహెచ్. సాగర్, ఇతర అధికారులు మరియు జిఎం కార్యాలయ సిబ్బంది మరియు, సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# లాల్‌సింగ్ నాయక్‌ను సన్మానించిన మంత్రి తుమ్మల

**కొత్తగూడెం, జూన్ 2 – ప్రభాతవార్త:**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ప్రగతి మైదానంలో జరుగు ప్రభుత్వ కార్యక్రమానికి అధికారికంగా ముఖ్యఅతిథిగా అభివృద్ధి ప్రదాత అపర భగీరథుడు రాష్ట్ర వ్యవసాయ, సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు విచ్చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలవటం జరిగింది. రాష్ట్ర మంత్రి ఈ సందర్భంగా లాల్ సింగ్ నాయక్ కాంగ్రెస్ పార్టీకి అందించిన నిస్వార్ధ సేవలను గుర్తించి శాలువా కప్పి సత్కరించి అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మోతుకూరి ధర్మారావు తాళ్లూరి వెంకటేశ్వర్లు అవినాష్ గారు జిల్లా కాంగ్రెస్ నాయకులు కొప్పుల రమేష్ ఏజెన్సీ పరిరక్షణ కమిటీ స్టేట్ జనరల్ సెక్రెటరీ భూక్య కిరణ్ నాయక్ ఖమ్మంపాటి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలలో ఆవిర్భావ వేడుకలు



**రుద్రంపూర్, జూన్ 2 – ప్రభాతవార్త:**
రుద్రంపూర్ లోని జడ్పీఎస్ఎస్ స్కూల్లో 11వ తెలంగాణ అవతార్ణ దినోత్సవ, వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్కూల్ ఆవరణంలో హెచ్ఎం, ఎంఈవో బాలాజీ పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గేయాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పీడీ కవిత పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య స్టాల్‌ను సందర్శించిన కలెక్టర్

**కొత్తగూడెం, జూన్ 2 – ప్రభాతవార్త:**



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సందర్భంగా ప్రగతి మైదాన్, కొత్తగూడెంలో జరిగిన వేడుకల్లో వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో స్టాల్ ఏర్పాటు చేశారు. ఈ సమాచార స్టాల్‌ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ సందర్శించారు. వివిధ ఆరోగ్య కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించడం, అంటువ్యాధి మరియు అంటువ్యాధియేతర వ్యాధుల గురించి అవగాహన పెంచడం, సికిల్ సెల్ అనీమియా మరియు లార్విసైడల్ చర్యల ద్వారా మలేరియా నివారణపై ప్రత్యేక దృష్టి సారించడం ఈ చొరవ లక్ష్యం అన్నారు. వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధులను ఎదుర్కోవడంలో ఆరోగ్య శాఖ ప్రయత్నాలు మరియు గిరిజన, మారుమూల ప్రాంతాలలో ఉపయోగించే వ్యూహాల గురించి వారికి వివరించబడింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ వైద్య అధికారులు డాక్టర్ ఎల్. భాస్కర్, డిప్యూటీ డీఎంహెచ్‌వో జయలక్ష్మి, కొత్తగూడెండాక్టర్ మధువరన్, డాక్టర్ యు. తేజశ్రీ, ప్రోగ్రామ్ ఆఫీసర్లుఎం.డి. ఫైజ్మోహియుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్యాలయాల్లో వేడుకలు

**రుద్రంపూర్, జూన్ 2 – ప్రభాతవార్త:**



మండలంలోని గౌతంపూర్ గ్రామపంచాయతిలో 11 వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకళను ఘనంగా నిర్వహించారు, ఉదయం 9 గంటలకు, పంచాయతీ, ఆఫీస్ ఆవరణంలో జాతీయ పతాక ఆవిష్కర్ణ, జాతీయ గేయాన్ని పంచాయతీ కార్యదర్శి షర్మిల ఘనంగా ఆవిష్కరించారు, ఈ కార్యక్రమంలో షర్మిల, నిర్మల ఇబ్రహీమ్, తదితరులు పాల్గొన్నారు.





**చుంచుపల్లి, జూలూరుపాడు, సుజాతనగర్**

# రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో న్యూస్టార్ క్రీడాకారిణి బంగారు పతకం



**కొత్తగూడెం టౌన్, జూన్ 2 – ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్2025 పోటీల్లో భద్రాద్రి. న్యూ స్టార్స్ అథ్లెటిక్స్ క్లబ్ క్రీడాకారిణి ప్రతిభ చాటింది. ఆదివారం సికింద్రాబాద్ జింకానా క్రీడా మైదానంలో ముగిసిన ఈ పోటీల్లో షాట్ పుట్ విభాగంలో బంగారు పతకం సాధించింది అని న్యూ స్టార్ క్లబ్ ప్రెసిడెంట్ జాతీయ క్రీడాకారుడు మహమ్మద్ బాబ్జి తెలియజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి జిల్లా సెక్రెటరీ మహిధర్ యువజన క్రీడల అధికారి ఎం.పరందామరెడ్డి, జిల్లా తడిక అసోసియేషన్ సెక్రటరీ కే.మహిదర్ రాష్ట్ర అథ్లెటిక్స్ అసోసియేషన్ సెక్రటరీ జె.సారంగపాణి, కోచ్లు డి.మల్లిఖార్జున్,సుష్మ భాయ్, వంశీ క్రీడాకారునికి ప్రత్యేకంగా అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

# సహకార సంఘం కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు



**కొత్తగూడెం, జూన్ 2 – ప్రభాతవార్త:**
కొత్తగూడెం కార్యాలయంలో సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా జాతీయ జేండా ఆవిష్కరణ చేయటం జరిగినది. ఈ సందర్భంగా సొసైటి చైర్మన్ మండె వీరహనుమంతరావు మాట్లడతూ.... దేశం లో అన్ని రంగాలలో మొదటి స్థానంలో మన తెలంగాణ రాష్ట్రం ఉందని, వ్యవసాయ రంగం ఇంకా అభివృద్ధి చేందాలని, రైతు బాగుంటేనే దేశ ప్రజలందరు బాగుంటరాని, మన తెలంగాణ రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు అయిపొయి 12 వ సంవత్సరం లో అడుగుపెడుతున్నందుకు సంతోషంగా ఉందని, ఎన్నో పోరాటాల ఫలితమే ఈ స్వరాష్ట్ర అవతరణ దినోత్సవం అని, తెలంగాణ రాష్ట్ర అమర వీరులా త్యాగాలను వృధా కాలేదని, కోట్లాడి తెచ్చుకొన్న మా స్వరాష్ట్రం అన్ని రంగాలలో ముందంజలో ఉండేలా ప్రతి పౌరుడు తమ కృషి చేయాలని, కొత్తగూడెం సొసైటి ద్వారా రైతులకు అవసరమైన అన్ని సేవలు చేయటం జరుగుతుందని, రైతులందరికి తెలంగాణా రాష్ట్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ డైరెక్టర్ భూక్య రాంబాబు, సొసైటి డైరెక్టర్ తీట్ల విజయకూమారి, పొటు వెంకటేశ్వర రావు, సంఘ సిబ్బంది మరియు రైతులు అజ్మిర మంగిలాల్, రైతులు పాల్గోన్నారు.

# మండల వ్యాప్తంగా ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**చంద్రుగొండ ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని సోమవారం చంద్రగొండ మండల వ్యాప్తంగా ఘనంగా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. రెవిన్యూ కార్యాలయంలో తాసిల్దార్ బి సంధ్యారాణి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో బయ్యారపు అశోక్, పోలీస్ స్టేషన్ లో ఎస్సై శివరామకృష్ణ, మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ కనకం తనూజా, విద్యుత్తు కేంద్రంలో ఏఈ ఎంఎల్ నరసింహారావు, ఐ సి డి ఓ కార్యాలయంలో సిడిపిఓ సలోమణి, రైతు వేదికలో అగ్రికల్చర్ ఏవో జి వినయ్, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ సిహెచ్ ఎల్లయ్య, రాజకీయ పార్టీల దిమ్మెల వద్ద ఆయా రాజకీయ పార్టీల నాయకులు, గ్రామపంచాయతీ కార్యాలయాల్లో ఆయా గ్రామపంచాయతీల కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు, జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో ముందుగా జాతీయ జెండా ఆవిష్కరించి జాతీయ గీతాన్ని పాడారు. అనంతరం పార్టీ జెండాను



ఆవిష్కరించారు. తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఆ సంఘం అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతోనే రోడ్డు మరమ్మత్తులు చేసిన గ్రామస్తులు

**- హామీలకే పరిమితమైన కాంగ్రెస్ ప్రభుత్వం**

**- ప్రజా పాలనలో గ్రామపంచాయతీ అభివృద్ధి శూన్యం**

**ఆళ్లపల్లి జూన్ 02 ప్రభాతవార్త:**

కాలం మారుతుంది అయినా ఆదివాసి గ్రామాలు మాత్రం ఇంకా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉంది కనీసం మారుమూల ప్రాంతాలను ప్రభుత్వ అధికారులు పాలకులు ఓట్లు అడగటానికి వస్తారే తప్ప మా ఆదివాసి గ్రామాలలో నివసించే ఆదివాసులు పరిస్థితులు స్థితిగతులు ఆర్థిక పరిస్థితులు బాగా లేనప్పుడు వైద్య శాలలకు వెళ్లాలన్న రహదారులు లేక అనేక ఇబ్బందులు పడుతున్న మా ఆదివాసులను పట్టించుకోవడంలేదని మండల కేంద్రంలో బోడాయికుంట గ్రామపంచాయతీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. వివరాల్లోకెళ్తే సోమవారం బోడాయికుంట గ్రామ ప్రజలు కనీసం రహదారి మార్గం సరిగా లేకపోవడం మాకు రవాణా సౌకర్యం ఇబ్బందులు ఉన్న ఇటువైపు కన్నెత్తి చూడని జిల్లా అధికారులుపాలకులు పట్టించుకున్న పాపాన లేదని బోడాయికుంట గ్రామస్తులు పలుమార్లు స్థానిక ఎమ్మెల్యే పాయంవెంకటేశ్వర్లు చెప్పిన పట్టించుకోలేదని గ్రామస్తులు ప్రతి ఇంటికి డబ్బులు సందగా వేసి రెండు కిలోమీటర్ల గుంతలమయంతో ఉన్న రహదారి జెసిబి ట్రాక్టర్ల సహాయంతో గ్రావెల్ పోసి శ్రమదానం చేసి రోడ్డు మరమ్మత్తులు చేసుకున్నామని న్నారు.ప్రభుత్వం పాలకులు పట్టణ ప్రాంతాలనే అభివృద్ధి చేయడం తప్ప మారుమూల గ్రామాలను పట్టించుకునే పరిస్థితి లేదని ఓట్లు వేసి గెలిచి ఆ మారుమూల గ్రామాలను



పట్టించుకోవడంలేదని కనీసం ఇటువైపు కూడా రావడంలేదని ఏ అభివృద్ధి కూడా ఇంతవరకు జరగలేదని ఆదివాసి గ్రామాల వైపు కూడా కన్నెత్తి చూడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పాలకులు మళ్లీ మా గ్రామం వైపు ఓట్ల కోసం రావద్దని గెలిచి గద్దెక్కి ఉండటం తప్ప ఒరిగేది ఏమీ లేదని ఓట్లు కావలసినప్పుడు ప్రతి ఇంటింటికి తిరిగి దండాలు పెట్టి ఓట్లు వేసుకుని వెళ్ళిపోతున్నారే తప్ప ఆ గ్రామాల వైపు కన్నెత్తి చూడడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏది ఏమైనాప్పటికీ బోడకుంట గ్రామంలో ప్రజలు ఏకమై ప్రతి ఇంటింటికి సదా వేసుకొని గ్రామంలో ఉన్న ట్రాక్టర్లు జెసిబి సహాయంతో గుంతలమయంతో ఉన్న రోడ్డును మరమ్మత్తులు చేసి పూర్తి చేశామని ఇకనైనా జిల్లా అధికారులు పాలకులు ఇలాంటివి మారుమూల ప్రాంతాలు గ్రామాలు అనేకంగా ఉన్నాయని గ్రామాలలో సందర్శించి మా గ్రామాలను పట్టించుకోవాలని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నామని అన్నారు.

# అన్నపురెడ్డిపల్లి మండల వ్యాప్తంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**అన్నపురెడ్డిపల్లి, జూన్ 02(ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అన్నపురెడ్డిపల్లి మండలంలోని ప్రజా పరిషత్ కార్యాలయం. తహశీల్దార్. పోలీస్ స్టేషన్ కార్యాలయాలతో పాటు మండల వ్యాప్తంగా ఉన్న పది గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాతీయ పతాకాన్ని అధికారులు ఆవిష్కరించారు. సోమవారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర సాధన కోసం జరిగిన పోరాటంలో ప్రాణాలర్పించిన



అమర వీరుల త్యాగాలను అందరూ స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో మహాలక్ష్మి, తహశీల్దార్ పుల్లారావు, నయాబ్ తహశీల్దార్ జగదీశ్వరి, గిర్దవర్ మధుసూదన్ రావు, ఏపీఓ ప్రమీళ, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్, స్టెల్లా నిమిళిత, వెంకటేశ్వరరావు, సీనియర్ అసిస్టెంట్ సావిత్రి, పలువురు అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

## త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**లక్ష్మీదేవిపల్లి, జూన్ 2 - ప్రభాతవార్త:**



స్థానిక లక్ష్మీదేవిపల్లిలో గల త్రివేణి పాఠశాలల ప్రాంగణంలో 12వ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి విద్యా సంస్థల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ... గత 11 సంవత్సరాలలో అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణ అభివృద్ధి పథంలో సాగుతున్న తెలంగాణ మరెన్నో అభివృద్ధి ఫలాలను, ప్రజల ఆకాంక్షలను నెరవేర్చాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో త్రివేణి పాఠశాల డైరెక్టర్ జి.జగదీష్, సి.ఆర్.ఓ మురళీకృష్ణ ,ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ సింగ్, రామ్మూర్తి, సౌజన్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఆవిర్భావ వేడుకలు

**చుంచుపల్లి, జూన్ 2 - ప్రభాతవార్త:**



రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగాజరిగాయి. మాజీ జెడ్పీ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ చొరవతోనే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు సాధ్యమైందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.




## తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆరాధ్య దేవత సోనియమ్మ

**- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచ టౌన్, జూన్ 2 - ప్రభాతవార్త:**



ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన అప్పటి యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ తెలంగాణ ప్రజల ఆరోగ్య దేవత అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ ఆధ్వర్యంలో సోమవారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. స్థానిక దమ్మపేట సెంటర్ లోని ఇందిరా గాంధీ విగ్రహానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. అక్కడే జాతీయ పతాకావిష్కరణ జరిపారు, కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ప్రకటించడం వలన కాంగ్రెస్ పార్టీకి నష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిసి కూడా తెలంగాణను ఇచ్చిన సోనియమ్మ త్యాగశీలి అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అన్ని వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియమ్మ ను కాంగ్రెస్ పార్టీని ప్రజలు కన్నతల్లి ల ఆదరించాలని కొత్వాల అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, జిల్లా అధ్యక్షులు ఎస్ ఏ జలీల్, పెద్దమ్మ గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, మాజీ చైర్మన్ మహిపతి రామలింగం, ఎల్‌డీఎం కోఆర్డినేటర్ బద్రి కిషోర్, లేబర్ సెల్ చైర్మన్ సాధం రామకృష్ణ, ఎస్టీ సెల్ చైర్మన్ దేవీలాల్, కాంగ్రెస్ నాయకులు ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కందుకూరు రాము, ఉండేటి శాంతి వర్ధన్, కాపర్తి వెంకటాచారి, చింత నాగరాజు, నారాయణరావు, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పాల్వంచ టౌన్, జూన్ 2 - ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ లోని తెలంగాణ నగర్ లో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావదినోత్సవ కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమం లో మొదట గా జాతీయ జెండా ను ఆవిష్కరించారు అనంతరం పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుత... ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి పురుడు పోసింది పాల్వంచ నే అని అన్నారు. ఆనాడు బాష పేరు తో బలవంతంగా ఆంధ్ర లో తెలంగాణ ప్రాంతాన్ని కలిపిన క్షణం నుండి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు జరిగిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమానికి పాల్వంచ లో 1969 లో విద్యుత్ కర్మాగారం లో ఇడ్లి సాంబార్ గో బ్యాక్ అనే నినాదం తో మా ప్రాంత ఉద్యోగాలు మాకు కావాలని ఈ ప్రాంతం లో మొదలైన ఉద్యమం తెలంగాణ ప్రాంతం మొత్తం వ్యాపించింది అని అన్నారు.ఆరు దశాబ్దాల పాటు యావత్ తెలంగాణ ప్రజలు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రము కోసం కొట్లాడినారు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో యువకులు ప్రాణ త్యాగం చేసినారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాలోత్ ప్రశాంత్, ఖమూరుద్దీన్, కాంద్రతి శ్రీను, కిట్టు, విజయ్, నరేందర్, రుద్రా, సంజయ్, నవీన్, నాగరాజు, నందిగం వెంకటరమణ, రమ, కవిత, ఉమా, సుప్రియ, భవాని, లావణ్య, అనురాధ, నాగలక్ష్మీ, పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

## - తాసిల్దార్ సునీతా ఎల్జీబెత్



ముదిగొండ ప్రభాతవార్త:

ముదిగొండ మండలంలో నేటి నుండి ఈనెల 17వ తేదీ వరకు గ్రామాల్లో భూ సమస్యలపై భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ సునీత ఎలిజిబెత్ తెలిపారు. రెవెన్యూ సదస్సులను ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జూన్3వ తేదీనా ఎడవల్లి, ఎడవల్లి లక్ష్మీపురం, అమ్మపేట, 4న గోకినపల్లి, బాణాపురం, 5న పెద్దమండవ, గంగాపురం, కట్టకూరు, 6న గంధసిరి, నర్సాపురం, ఖానాపురం, 9న సువర్ణపురం ,లక్ష్మీపురం, చిరుమర్రి, 10న కమలాపురం, మాదాపురం, 11న మేడేపల్లి ,పమ్మి, మల్లన్న పాలెం, 12న ముదిగొండ మల్లారం, 13న ముత్తారం, వనంవారికిష్టాపురం, వల్లభి, 16న వల్లాపురం, పండ్రెగుపల్లి, 17న వెంకటాపురం రెవెన్యూ గ్రామాల్లో సదస్సులు జరుగుతాయని ఓ ప్రకటనలో తహసీల్దార్ తెలిపారు.

# మేడేపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త ముదిగొండ:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా ముదిగొండ మండలంలోని మేడేపల్లి పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి గ్రామ కార్యదర్శి పగడాల రమ్య అనంతరం ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం ఆమె మాట్లాడుతూ సుదీర్ఘ కాలం పాటు ఆంధ్ర రాష్ట్రంలో కలిసి ఉన్న తెలంగాణ రాష్ట్రం ఎన్నో అవమానాలకు ఆటుపోట్లకు ఎదుర్కొని సొంత రాష్ట్ర ప్రయోజనాలను దూరం చేసుకొని రాష్ట్రాన్ని ఇబ్బందులు గురిచేసిన కొంతమంది దుర్మార్గుల చరసాల బందీవుల నుండి స్వరాష్ట్రాన్ని సాధించుకొని స్వేచ్ఛ వాయులు పిలుస్తున్నామని స్వరాష్ట్రం కోసం కంకణ బద్ధులై అహర్నిశలు స్వరాష్ట్ర ప్రయోజనా కోసం ఎంతోమంది ప్రాణ త్యాగాలకు పాల్పడ్డారని ఆమె అన్నారు. వారు త్యాగం వృధా కాదని అన్నారు. తెలంగాణ ప్రతిబిడ్డ స్వరాష్ట్ర సాధనలో పాల్గొన్నారు. అని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది గ్రామపంచాయతీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# 100 రోజుల కార్యాచరణ ప్రణాళికపై అవగాహన

మధిర జూన్ 2 ప్రభాతవార్త:

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలుచే తలపెట్టిన వందరోజుల కార్యచరణ ప్రణాళిక పై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ అరిగిన సంపత్ కుమార్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణలో అధికారులు రాజకీయ పార్టీల నాయకులు, ఐకెపి మెప్మా మున్సిపల్ సిబ్బంది తో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, రాష్ట్రం లోని అన్ని మున్సిపాలిటీ లలో జూన్ 2 నుండి సెప్టెంబర్ 10 వరకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమము చేపట్టడం జరిగిందన్నారు. దీనిలో భాగముగా 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక గురించి తెలిపి, ప్రతిజ్ఞ చేయించి రోజువారి గా నిర్దేశించిన ప్రణాళిక మేరకు మున్సిపాలిటీ అభివృద్ధి సంక్షేమం, పర్యావరణ పరిశుభ్రత, మౌలిక వసతుల కల్పన, క్లీన్ అండ్ గ్రీన్, ఆదాయ వనరుల పెంపు, పన్నుల బకాయిల వసూలు, మున్సిపల్ పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనులపై పారదర్శక పరిశీలన తదితర100 రోజులు చెయ్యాల్సిన కార్యాచరణ పై అవగాహన కల్పించారు. మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి తెలంగాణ తల్లి విగ్రహం వరకు పారిశుధ్యం పై నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమము లో మండల, పట్టణ కాంగ్రెస్ నాయకులు, సి.పి.ఎం, సి.పి.ఐ పార్టీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ , తాసిల్దార్ రాంబాబు, ఎండిఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

బోనకల్, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. తొలుత ఆంధ్ర సరిహద్దు ప్రాంతంలో గల అమరవీరుల స్థూపానికి తహసిల్దార్ మద్దెల రమాదేవి, మండల ప్రత్యేక అధికారి కడారు విజయభాస్కర్ రెడ్డి ఎంపీడీవో రమాదేవి ఎస్ ఐ పొదిలి వెంకన్నలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ఖమ్మం బస్టాండ్ సెంటర్లో ఉన్న ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ మద్దెల రమాదేవి మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి కడారు విజయభాస్కర్ రెడ్డి, పోలీస్ స్టేషన్ లో ఎస్ ఐ పొదిలి వెంకన్న జాతీయ పతాకాలను ఎగురవేశారు. మండల వ్యవసాయ కార్యాలయంలో వ్యవసాయ శాఖ అధికారి పసునూరి వినయ్ కుమార్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండల వైద్యాధికారిణి వేముల స్రవంతి, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్ లింగమనేని నళని శ్రీ జాతీయ పథకాలను ఆవిష్కరించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలలో రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.

# వాడ వాడలా రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..

చింతకాని జూన్ 2 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మండలంలో ఘనంగా నిర్వహించారు... ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాలు ,ప్రైవేట్ విద్యాసంస్థలు ,గ్రామపంచాయతీ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని అధికారులు ఎగరవేశారు... తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కూరపాటి అనంతరాజు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో చుంచు శ్రీనివాసరావు పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ షేక్ నాగుల్ మీర, జగన్నాధపురం రైతు కార్యాలయంలో వ్యవసాయ అధికారి ఎస్ మానస ,జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ వైద్యశాలలో డాక్టర్ ఎండి అల్తాఫ్ జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరులైన అమరవీరులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. ఉద్యమ కాలంలో జరిగిన పోరాటాన్ని, అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధికి కృషి జరగాల్సిన అవసరం ఉన్నదని రాజకీయ నాయకులు అభిప్రాయపడ్డారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

చింతకాని జూన్ 2 ప్రభాతవార్త:

మండలంలో నేటి నుండి ఈనెల 17వ తేదీ వరకు గ్రామాల్లో భూ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కూరపాటి అనంతరాజు తెలిపారు. రెవెన్యూ సదస్సులను ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. భూ సమస్యలు రైతులు రెవెన్యూ సదస్సులో దరఖాస్తు చేసుకొని పరిష్కరించుకోవచ్చు అన్నారు.




# ఘనంగా రాష్ట్రఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - రెపరెపలాడిన త్రివర్ణ పతాకం..

## - ప్రజాభవన్లో పతాక ఆవిష్కరణ చేసిన డా.వాసిరెడ్డి

మధిర జూన్ 2 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం మధిర నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు రాజకీయ పార్టీల కార్యాలయాలు ప్రైవేట్ విద్యాసంస్థలు గ్రామపంచాయతీ కార్యాలయాలలో జాతీయ పతాకాన్ని అధికారులు ఎగరవేశారు. మధిర నియోజకవర్గ శాసనసభ్యులు, డిప్యూటీ సీఎం కార్యాలయం ప్రజా భవన్ లో జరిగిన కార్యక్రమంలో మధిర సీనియర్ వైద్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు, ఖమ్మం పార్లమెంటరీ పార్టీ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం పతాకావిష్కరణ చేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ రాళ్ల బండి రాంబాబు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మధిర పట్టణ పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ దోమల రమేష్, రూరల్ సర్కిల్ కార్యాలయంలో సిఐ డి మధు, రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్ హెచ్ ఓ లక్ష్మీ భార్గవి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ప్రభుత్వ వైద్యశాలలో సూపరెంటెంట్ డా.కనకపుడి అనిల్ కుమార్, సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో జడ్జి ఎన్.ప్రశాంతి, ఎక్సైజ్ కార్యాలయంలో సిఐ జంపాల రామ్మూర్తి, టీజేఏసీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం వద్ద, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల పట్టణ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిర్యాల రమణ గుప్తా, టిఆర్ఎస్ కార్యాలయంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్, మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద చైర్మన్ బండారు నరసింహారావు, టిడిపి కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు మల్లాది హనుమంతరావు, బిజెపి పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ ఏలూరు నాగేశ్వరరావు జాతీయ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసిన అమరులైన అమరవీరులను స్మరించుకుంటూ వారికి నివాళులర్పించారు. ఉద్యమ కాలంలో జరిగిన పోరాటాన్ని, అమరుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని రాష్ట్ర అభివృద్ధికి కృషి జరగాల్సిన అవసరం ఉన్నదని రాజకీయ నాయకులు అభిప్రాయపడ్డారు.

# ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

ప్రభాతవార్త ముదిగొండ :



మండల పరిధిలోని బాణాపురం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం కార్యక్రమాన్ని రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. మొదటగా ఏఈఓ నాగుల్ మీరా జాతీయ పతాకం ఎగరవేశారు. అనంతరం రాష్ట్రీయ గీతాన్ని పాడి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పున్నం పూర్ణచందర్రావు, పచ్చ సీతారామయ్య, ఆవుల లక్ష్మారెడ్డి, మొక్క వెంకన్న, మరికంటి వెంకటేశ్వర్లు, వత్సవాయి సైదులు, మొక్క సత్యనారాయణ, మేడి సుధాకర్, గుండాల వెంకటప్పయ్య, వెంకటేశ్వర్లు, నగేష్ ,గోపయ్య గ్రామపంచాయతీ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- పాల్గొన్న రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**
**- హాజరైన ఎమ్మెల్యే కూనంనేని, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజు**

**కొత్తగూడెం, జూన్ 2 - ప్రభాతవార్త:** ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు. జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం ప్రగతి మైదానంలో రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మరియు జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ముందుగా అమరవీరుల స్తూపం వద్ద అమరవీరులకు నివాళులర్పించారు. అనంతరం మంత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం మంత్రి జిల్లా ప్రజలను ఉద్దేశించి, జిల్లాలో మరియు రాష్ట్రంలో చేపడుతున్న పలు అభివృద్ధి కార్యక్రమాలపై తన సందేశాన్ని వినిపించారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలు ప్రతిబింబించేలా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం రవాణా శాఖ, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, పశుసంవర్ధక శాఖ, అగ్నిమాపక శాఖ మరియు వైద్యశాఖ లు చేపడుతున్న పలు కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన శకటాలు ప్రదర్శించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. నాణ్యమైన విత్తనం రైతన్నకు నేస్తం, విత్తు కొద్దీ పంట అనే నినాదంతో రైతులకు విత్తనాల పంపిణీ కార్యక్రమాన్ని మంత్రి మొదలుపెట్టారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు వివిధ రకాల విత్తనాలను అందజేశారు. సమరయోధుల ను మంత్రి సన్మానించారు. వివిధ శాఖల వారు చేపడుతున్న కార్యక్రమాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇక్కడకు విచ్చేసిన ప్రజాప్రతినిధులకు, అధికారులకు, సిబ్బందికి, మీడియా ప్రతినిధులకు, ప్రజలకు మరొక్కసారి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ముగిస్తున్నాను. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీవో మధు, తాసిల్దార్ పుల్లయ్య, అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థులు మరియు ప్రజలు పాల్గొన్నారు.






# జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**- జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు**

**కొత్తగూడెం క్రైం, జూన్ 2 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఈ రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ ముందుగా ప్రొఫెసర్ జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... జిల్లా ప్రజలకు, పోలీసు అధికారులకు మరియు సిబ్బందికి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం కోసం, రాష్ట్ర సాధన కోసం జీవితాల్ని త్యాగం చేసిన అమరవీరుల త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. తెలంగాణ పోరాటం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ నుండే మొదలైందని గుర్తు చేశారు. ప్రశాంత వాతావరణం, శాంతి భద్రతలు అదుపులో ఉన్నప్పుడే సమాజ అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు బలమైన పునాది వేయడంలో పోలీస్ శాఖ పాత్ర కీలకమని, దానికనుగుణంగా అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో మరింత బాధ్యతగా పనిచేసి రాష్ట్ర స్థాయిలో, జాతీయ స్థాయిలో జిల్లాకు మంచి పేరు, కీర్తి ప్రతిష్ఠలు తీసుకు రావాలని కోరారు. అన్ని రంగాల్లోనూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మొదటి స్థానంలో నిలిచే విధంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్, కొత్తగూడెం డిఎస్పి రెహమాన్, డిసిఆర్బి డిఎస్పి మల్లయ్య స్వామి, ఏఆర్ డిఎస్పి సత్యనారాయణ ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఇతర పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది హాజరయ్యారు. జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఏఆర్ డిఎస్పీ సత్యనారాయతెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఏఆర్ విభాగ అధికారులు మరియు సిబ్బంది సమక్షంలో ఏఆర్ డిఎస్పి సత్యనారాయణు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించడం జరిగింది.





# సోనియమ్మ దీవెనలతోనే స్వరాష్ట్రం

**రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో మంత్రి తుమ్మల**


**సత్తుపల్లి జూన్ 2 ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధినేత్రి సోనియమ్మ దీవెనల వల్ల తెలంగాణ రాష్ట్రం వచ్చిందని వచ్చిన రాష్ట్రాన్ని గత పాలకులు ప్రజల్ని గాలికి వదిలేసారని ఇందిరమ్మ పాలనలోనే పేదలకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర వ్యవసాయ సహకార మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు అన్నారు. 12వ రాష్ట్ర అవతరణ వేడుకలు సందర్భంగా సత్తుపల్లిలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద ల ఆధ్వర్యంలో పాత సెంటర్ నుండి రింగ్ రోడ్డు మీదగా ఏం సూర్ రోడ్ లోని రాణి సెలబ్రేషన్ ఫంక్షన్ హాల్ వరకు సోమవారం రాత్రి పెద్ద ఎత్తున భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సీనియర్ నాయకులు చల్లగుండ్ల నరసింహారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి తుమ్మల మాట్లాడుతూ సోనియమ్మ దీవెనలతో వచ్చిన తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో లోనే రాష్ట్రాన్నిఅభివృద్ధి లో రోల్ మోడల్ గా చేయాలని కృషి చేస్తున్నారని మంత్రి తుమ్మల అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలన్నీ రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నప్పటికీ పట్టుదలగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేరుస్తున్నారని మంత్రి తుమ్మల అన్నారు. ఇచ్చిన వాగ్దానాలన్నీ ధైర్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకాలు కొనసాగిస్తుంటే పథకాలను చూసి ఓర్వలేక కొందరు సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని ఆ ప్రచారాలను ప్రజలు తిప్పుకొడుతున్నారని ఈ సందర్భంగా తుమ్మలన్నారు. రాష్ట్రంలో పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందే విధంగా కార్యక్రమాలు చేస్తూ ప్రతి మహిళ కోటీశ్వరులు కావాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధ్యేయం అని తుమ్మలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఆర్డీవో యల్ రాజేందర్ గౌడ్, ఏసీబీ ఏ రఘు తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, కమిషనర్ కే నరసింహం, సత్తుపల్లి కల్లూరు ఏఎంసీ చైర్మన్లు దోమ ఆనంద్ బాబు, భాగం నీరజ చౌదరి, డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య కాంగ్రెస్ ప్రముఖులు తోట సుజల రాణి గణేష్, గాదె చెన్నారావు, పింగళి శామ్యూల్ దొడ్డ శ్రీనివాసరావు ఇమ్మినేని ప్రసాదు భీమిరెడ్డి సుబ్బారెడ్డి కమల్ పాషా మానుకోట ప్రసాదు, జక్కుల ప్రభాకర్ రావు, తదితరులు హాజరైన వారిలో ఉన్నారు. అనంతరం రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన పలు సాంస్కృత కార్యక్రమాలను ప్రజలు తిలకించే ముగ్ధులయ్యారు.



# ఆల్ఫా స్కానింగ్ సెంటర్ పై కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన గర్భిణీ భర్త

**సత్తుపల్లి జూన్ 2 ప్రభాతవార్త :** గర్భిణీ మహిళ స్కానింగ్ విషయంలో ఒకరి రిపోర్టు మరొకరికి ఇచ్చిన ఆల్ఫా స్కానింగ్ సెంటర్ పై తగిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజుముల్ ఖాన్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ కళావతి భాయ్ కి సోమవారం గర్భిణీ మహిళ పండూరి అనూష భర్త కిరణ్ ఖమ్మంలోని వారి కార్యాలయానికి వెళ్లి స్వయంగా ఫిర్యాదు చేయడం జరిగింది. వార్త దినపత్రికలో ఆల్ఫా స్కానింగ్ సెంటర్ ఇచ్చిన తప్పుడు రిపోర్టులపై కథనాలు ప్రచురించడం జరిగింది. సత్తుపల్లి చెర్రీస్ రెస్టారెంట్ ఎదురుగా ఉన్న ఆల్ఫా స్కానింగ్ సెంటర్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట గ్రామానికి చెందిన పాండూరి అనూష భర్త కిరణ్ ఈనెల 19వ తేదీన వైద్యురాలు లలిత కుమారి చూసిన మేరకు ఆల్ఫా స్కానింగ్ సెంటర్ కి వెళ్లి స్కానింగ్ తీసుకొని వెళ్లగా రిపోర్టు 9 నెలల గర్భిణీ జ్యోతి పేరుతో ఇవ్వటంతో ఈ రిపోర్టు ఆధారంగా డాక్టర్ లలిత కుమారి మందులు ఇవ్వడం వల్ల ఆరు నెలల గర్భిణీ అయినా పండూరి అనూష ఈ మందులు వాడటం వల్ల తీవ్ర కడుపునొప్పి అనారోగ్యానికి గురాటం ఈలోపు స్కానింగ్ సెంటర్ వారుఫోన్ చేసి మీ దగ్గర మా రిపోర్టు ఉందని చెప్పటం ఆ రిపోర్ట్ చూసి పేరు జ్యోతి అనే ఉండటంతో పండూరి అనూష కిరణ్ ఆశ్చర్యానికి గురయ్యారు. వెంటనే వచ్చి స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు రాకేష్ ను గర్భిణీ బంధువులు అడగటంతో దురుసుగా సమాధానం చెప్పి చిన్న తప్పే గాని అని సమర్థించుకోవటం, వైద్యురాలు సైతం నా దగ్గరకే పొద్దాక రావద్దు రిపోర్ట్ ప్రకారం మందులు ఇచ్చాను అని అనటం వీరిద్దరి వ్యవహారం తీరు మాకు ఆందోళన కలిగించిందని స్కానింగ్ సెంటర్ నిర్వాహకులు రాకేష్, డాక్టర్ లలిత కుమారి లా పై తగిన చర్యలు తీసుకోవాలని ఖమ్మం జిల్లా కలెక్టర్, ఖమ్మం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని కి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయటం జరిగిందని గర్భిణీ మహిళ పండూరి అనూష భర్త కిరణ్ సోమవారం పత్రికలకు తెలిపారు.









# పది పరీక్షల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేసిన ఐటిడిఏ పీవో

**భద్రాచలం, ప్రభాతవార్త :** భద్రాచలం గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థినిలు పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన వారికి తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఐటీడీఏ కార్యాలయం ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యార్థినిలకు ప్రశంస పత్రాలు మరియు నగదు పురస్కారాలు అందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి. బి రాహుల్ అన్నారు. సోమవారం ఐటీడీఏ ఆవరణలో తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవ తరగతిలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినిలకు వారి తల్లిదండ్రులు మరియు ప్రధానోపాధ్యాయుల సమక్షంలో అందించారు. మాడే మోనిక ఏ జి హెచ్ ఎస్ అంకంపాలెం 575 మార్కులు, సోయం స్రవంతి 569 మార్కులు, ఈసం నందిని 561 మార్కులు, కాకా మోనిక 561 మార్కులు, పూలమాద్రి శ్రీజ 560 మార్కులు, ఉమ్మల మహాలక్ష్మి 528 మార్కులు, యాట్ల లిఖిత 524 మార్కులు, భోగి సాయిమణి ఏ జి హెచ్ ఎస్ అశ్వరావుపేట 566 మార్కులు, పాలంచ చంద్రహాసిని ఏజీహెచ్ఎస్ మంగువాయి బడవ 564 మార్కులు సాధించినందుకు వారిని అభినందిస్తూ ప్రశంసా పత్రాలతో పాటు నగదు పురస్కారాలు అందించారు.



# ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

- ఒకే సంవత్సరం రైతులకు నేరుగా 35 వేల కోట్లకుపైగా నిధులను అందించాం

- సామాన్యుడిలా కలిసిపోతూ పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్‌కు ప్రత్యేక అభినందనలు

**ఖమ్మం, జూన్ 2, ప్రభాతవార్త :**

గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని స్థానిక శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఖమ్మం నియోజకవర్గం వార్షిక నివేదికను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలీస్ కుటుంబంలో నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు, ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్యుడిగా వెళ్లి ప్రజలలో కలిసి పోతున్నారని, ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో నిర్ణయాలను జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నారని, సంవత్సర కాలంలో ప్రజలలో కలెక్టర్ గా మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు. గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు 10 వేల కోట్లతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఒక సంవత్సర కాలంలో రైతులకు 35 వేల కోట్ల పైగా నిధులు నేరుగా అందించామని అన్నారు. నార్లు వేసే కంటే ముందే రైతుల ఖాతాలో



రైతు భరోసా నిధులు జమ అవుతాయని మంత్రి తెలిపారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ. అమ్మాయి పుడితే పండగ వాతావరణం ఉండాలనే లక్ష్యంతో మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్ళి స్వీట్ బాక్స్ అందించి తల్లిదండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టం అనే భావన వ్యాప్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయిఅనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నాణ్యత గల విత్తనాలను పంపిణీ చేశారు. మెప్మా క్రింద 178 మహిళా సంఘాలకు 10 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్ ను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా, డిప్యూటీ సీఈవో నాగపద్మజ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడాలి

- టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి

- ఖమ్మం ప్రెస్ క్లబ్లో ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు




**ఖమ్మం జూన్ 2, ప్రభాతవార్త :**

ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమానికి పాటుపడాలని టీయూడబ్ల్యూజే జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం తెలంగాణ రాష్ట్ర 12వ అవతరణ దినోత్సవం వేడుకలను జర్నలిస్టులు సోమవారం ఘనంగా నిర్వహించారు. టీయూడబ్ల్యూజే ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు చిర్రా రవి మాట్లాడుతూ... 1969 నుండి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం పోరాడిన అమరవీరుల త్యాగం, జర్నలిస్టులు, ప్రజా సంఘాలు, కోట్లాది ప్రజల పోరాట ఫలితంగానే ఈ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. పోరాడి సాధించుకున్న తెలంగాణలో ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నారు. కానీ దశాబ్దాల కాలంగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల చిరకాల వాంచ ఇండ్ల స్థలాల సమస్యను పరిష్కరించి వారి సంక్షేమానికి పాటుపడాలని కోరారు. తెలంగాణలో అసమానతలు లేని పరిపాలన కోసం జర్నలిస్టులు ప్రశ్నించే గొంతుకగా ఉండాలని సూచించారు. అనంతరం జర్నలిస్టులందరూ తెలంగాణ అమరవీరుల స్తూపం వరకు ర్యాలీ వెళ్లి అమరవీరులకు జోహార్లు తెలియజేస్తూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు టీఎస్ చక్రవర్తి, ప్రెస్ క్లబ్ కార్యదర్శి కొరకొప్పుల రాంబాబు, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శి మూల జీవన్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, పొన్నెబోయిన పానకాలరావు, నారని సాయి, పులి శ్రీనివాసరావు, నల్లమోతు శ్రీనివాస్, గిరి, వెంకట కృష్ణారావు, రవీందర్, ఇస్సంపల్లి వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా పాలన

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

- గ్రామాలలో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

**తిరుమలాయపాలెం , జూన్ 02(ప్రభాతవార్త):**

పేదల ముఖంలో చిరునవ్వు చూడడమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మంత్రి, తిరుమలాయపాలెం మండలంలోని పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తిరుమలాయపాల రఘునాథ పాలెం గ్రామంలో బీటీ, సీసీ రోడ్డు, సైడ్ డ్రైన్ల నిర్మాణ పనులకు, గోల్ తండా, దమ్మాయిగూడెం గ్రామాల్లో బీటీ రోడ్ల నిర్మాణ పనులకు, గోపాలపురం, చింతపల్లి స్టేజి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణ పనులకు, కొక్కిరేణి గ్రామంలో జెడ్.పి.హెచ్.ఎస్. పాఠశాలలో



అదనపు తరగతి గదులు, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ప్రభుత్వం పేదల సంక్షేమం, అభివృద్ధి ప్రాధాన్యతగా భావిస్తూ పాలన సాగిస్తుందని అన్నారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు, పేద కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, రైతులకు 2 లక్షల రుణమాఫీ, సన్న వడ్లకు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్, సన్న బియ్యం సరఫరా, రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడత 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. గ్రామాలలో సిసి రోడ్లు వేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం

**ఖమ్మం లీగల్ ప్రభాతవార్త:**



సోమావారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఖమ్మం కోర్టు ప్రాంగణంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో న్యాయాధికారులు శీనయ్య, బిక్కం రజని, నాగలక్ష్మి ఖమ్మం డిస్ట్రిక్ట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ తొండపు వెంకటేశ్వరరావు గారు, సెక్రెటరీ గద్దల దిలీప్ కుమార్, కార్యవర్గం పాల్గొన్నారు. అనంతరం కొండపల్లి ఉత్తమ్ కుమార్ 4 వ వర్ధంతి సీనియర్ న్యాయవాది కామ్రేడ్ కొండపల్లి ఉత్తమ్ కుమార్ 4 వ వర్ధంతి జిల్లా బార్ అసోసియేషన్ హాల్ లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు తొండపు వేంకటేశ్వర రావు, జనరల్ సెక్రటరీ గద్దల దిలీప్ కుమార్, ఎగ్జిక్యూటివ్ సభ్యులు, తెలంగాణా బార్ కౌన్సిల్ సభ్యులు, తెలంగాణా ఐలు రాష్ట్ర అధ్యక్షులు కొల్లి సత్య నారాయణ, సీనియర్ న్యాయవాదులు మరియు ఐలు జిల్లా, పట్టణ కమీటీ భాద్యులు పాల్గొని కొండపల్లి ఉత్తమ్ కుమార్ కి శ్రద్ధాంజలి ఘటించారు.

# జేఇఇ అడ్వాన్స్ ఫలితాలలో కృష్ణవేణి విజయడంకా

**ఖమ్మం విద్యా విభాగం జూన్ 2, ప్రభాతవార్త:**



జేఇఇ అడ్వాన్స్ ఫలితాలలో కృష్ణవేణి విద్యార్థులు విజయడంకా మ్రోగించారు. జేఇఇ మెయిన్స్, నీట్, ఎంసెట్, ఇంటర్ ఫలితాలలో సత్తాచాటిన కళాశాల విద్యార్థులు జేఇఇ అడ్వాన్స్ లోను తమ ప్రతిభ కనబర్చారు. కళాశాలకు చెందిన జె.జెస్వాంత్402, పి.మణిచంద్ర సాయి 418, బి. భాను ప్రసాద్ 598, బన్నీ732, సంహిత765, రాజేశ్వరి 798, దినేష్ 994, వినీత1109, శివ చేతన్ 1154, మహేశ్వర్ 1249, సంయుక్త 1263, రాహుల్1305, చక్రవర్తి 1325, పూజిత 1333, శిమేఘన 1382, శివ శంకర్ వరప్రసాద్ 1384, కృష్ణ ప్రసాద్ 1458, సుహాస్ 2261 విద్యార్థులు ర్యాంకులు సాధించారు. అత్యుత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులను, కృషి చేసిన అధ్యాపకులను కళాశాల డైరెక్టర్స్ గొల్లపూడి జగదీష్ , మాచవరపు కోటేశ్వర్ రావు , యార్లగడ్డ వెంకటేశ్వరరావు , ప్రిన్సిపాల్ గుర్రం రాంచంద్రయ్య , అకాడమిక్ ఇంచార్జి వంశీకృష్ణ , తి.0 నిరంజన్ కుమార్ అభినందించారు.

# ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం

**- పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :**



ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే రాష్ట్రప్రభుత్వ లక్ష్యమని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన సోమవారం మణుగూరు కిన్నెరా కళ్యాణమండపంలో పినపాక నియోజకవర్గస్థాయిలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో పాల్గొని మాట్లాడారు. అన్ని రంగాల అభివృద్ధిలో రాష్ట్రం దూసుకెళ్లనుందని, అభివృద్ధి సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వ పాలన మొదలైన తర్వాత ప్రజలు స్వేచ్ఛగా ఊపిరిపీల్చుకుంటున్నారన్నారు. ఈ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడమే ఏకైక ఎజెండాగా కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం కొనసాగుతుందన్నారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీతో పాటు తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో పాల్పంచుకున్న ప్రతిఒక్కరికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తొలుత ఐసీడీఎస్ ఆధ్వర్యంలో కిషోర బాలికలు పల్లిపట్టీలు, వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో రైతులకు విత్తనాల పంపిణీ, ఇందిరమ్మ లబ్ధిదారులకు రెండవ విడత ఇండ్ల మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి ఎం.సుధీర్, ఏడీఏ తాతారావు, ఎంపీడీవో శ్రీనివాసరావు, తహశీల్దార్ నరేష్, ఎంఈవో స్వర్ణజ్యోతి, ఎంపీవో వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**- మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో...**

మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజాభవన్ నందు రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జాతీయపతాకాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఎన్నో ప్రాణత్యాగాలతో సిద్ధించిందన్నారు. సోనియాగాంధీ నాయకత్వంలో రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో ఎన్నికల ముందు ఇచ్చిన అన్నిహామీలు అమలుచేయడం జరుగుతుందన్నారు. అన్నివర్గాల ప్రజలకు కాంగ్రెస్‌ప్రభుత్వం మేలుచేస్తుందన్నారు. తొలుత తెలంగాణా రాష్ట్రం కోసం అమరులైన వీరులకు ఘనంగా నివాళులర్పించి మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు పీర్నాకి నవీన్, టౌన్‌అధ్యక్షులు శివసైదులు, నీలకంఠేశ్వరస్వామి ఆలయచైర్మన్ కూచిపూడి బాబు, ఐఎన్‌టీయూసీ సెక్రెటరీ సామా శ్రీనివాసరెడ్డి, యూత్ ప్రెసిడెంట్ తరుణ్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు సౌజన్య, టౌన్‌యూత్‌ప్రెసిడెంట్ సతీష్, గాండ్ల సురేష్, ఎన్.రాంబాబు, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.






## భూభారతి గ్రామ సభలను రైతులు సద్వినియోగం చేసుకోండి

**- తహసిల్దార్ గోపాలకృష్ణ**

**పినపాక ప్రభాత వార్త జూన్ 2 :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన భూభారతి చట్టంపై ప్రజల భూ సమస్యలు పరిష్కారించే నేపథ్యంలో భూభారతి గ్రామసభలను అన్ని గ్రామపంచాయతీలో నిర్వహిస్తున్నామని , ఆయా తేదీలను ఖరారు చేసినట్లు తాసిల్దార్ గోపాలకృష్ణ తెలిపారు. తాసిల్దార్ కార్యాలయంలో అయన సోమవారం మాట్లాడారు. భూసమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి చట్టం 2025 అమలులో భాగంగా భూభారతి రైతు సదస్సులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జూన్ 3 నుంచి 20వ తేదీ వరకు గ్రామాల వారిగా ఈ సదస్సులు నిర్వహిస్తునట్లు అయన తెలిపారు. భూ యజమానులు, రైతులు తమ భూమి రికార్డుల యందు ఏమైనా తప్పులు ఉన్నా, అర్హత ఉండి రెవెన్యూ రికార్డుల యందు పేర్లు నమోదు కాకపోయినా, మరే ఇతర భూ సమస్యలు ఉన్నా జూన్ 3వ తేదీ నుంచి 20 తేదీ వరకు నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో రైతులు సమస్యల పరిష్కారం కోసం మీ గ్రామాల్లో నిర్వహించే రెవెన్యూ సదస్సుల్లో దరఖాస్తులు చేసుకుంటే వాటిని పరిశీలించి సమస్యలు పరిష్కరిస్తామని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు, సద్వినియోగం చేసుకోవాలని అయన కోరారు.

## రాష్ట్ర ప్రగతిలో సింగరేణి పాత్ర కీలకం

**- మణుగూరు ఏరియాను అగ్రభాగాన నిలపాలి**

**- రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో ఏరియా జీఎం దుర్గం రామచందర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :**





సింగరేణి సంస్థ మణుగూరు ఏరియాలో తెలంగాణ రాష్ట్ర అవిర్భావదినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. తొలుత మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ పీవీకాలనీలోని తెలంగాణ తల్లి, ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాలకు పూలమాలవేసి నివాళి అర్పించారు. అక్కడ నుంచి నేరుగా పీవీ కాలనీ క్రాస్ రోడ్డు హన్‌మాన్ టెంపుల్ వద్ద అమరవీరుల స్థూపం వరకు తెలంగాణ రన్ నిర్వహించారు. అక్కడ అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ పుష్పాంజలి ఘటించి నివాళిలు అర్పించారు. అక్కడి నుండి జీఎం కార్యాలయానికి చేరుకుని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలవనుందన్నారు. సింగరేణి సంస్థ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తుందన్నారు. సింగరేణి సంస్థ సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో సంస్థ సీఅండ్‌ఎండీ ఎన్.బలరాం సారథ్యంలో ఎంతగానో పురోభివృద్ధి సాధిస్తుందన్నారు. సింగరేణి సంస్థ ఇతర రాష్ట్రాలకు విస్తరిస్తూ విద్యుత్ ఉత్పాదక రంగంలో సత్తా చాటడమే కాకుండా రక్షణ, పర్యావరణ విభాగాల్లో అనేక జాతీయ, అంతర్జాతీయ అవార్డులు సొంతం చేసుకోవడం ఎంతో గర్వకారణమన్నారు. 2025-26 సంవత్సరానికి మణుగూరు ఏరియాకు నిర్ధేశించిన 115 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని సమిష్టికృషితో సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీరు ఆర్.శ్రీనివాస్, మణుగూరు ఓసీ పీవో శ్రీనివాసచారి, ఏజీఎం(ఐఈడీ) కె.వెంకట్రావు, డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్, డీజీఎం(ఫైనాన్స్) అనురాధ, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ వెంకటరామారావు, డాక్టర్ శేషగిరిరావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్లు సింగు శ్రీనివాస్, వి.రామేశ్వరరావు, సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీనివాస్, ఎస్ఈ పాత్రుడు, డీవైఎస్ఈ ప్రవీణ్, గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, సీఎంవోఏఐ బ్రాంచి సెక్రెటరీ మదన్‌నాయక్, సేవా సెక్రెటరీ షాకీరాబేగం తదితరులు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా ఆవిర్భావ దినోత్సవం



**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :**

మణుగూరు మండలంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు, పలు రాజకీయ పార్టీలు, యూనియన్లు, అసోసియేషన్ల కార్యాలయాల్లో ఆయా పార్టీల అసోషియేషన్ల నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మణుగూరు డీఎస్పీ కార్యాలయంలో డీఎస్పీ రవీందర్‌రెడ్డి, తహసీల్ధార్ కార్యాలయంలో తహశీల్దార్ నరేష్, మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో సీఐ నాగబాబు, కోర్టు ఆవరణంలో మెజిస్ట్రేట్ సూరిరెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసరావు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ ప్రసాద్, జీఎం కార్యాలయంలో జీఎం దుర్గం రామచందర్, బీటీపీఎస్ నందు సీఈ బిచ్చన్నలు జాతీయ జెండాలు ఎగురవేశారు. సొసైటీ కార్యాలయంలో పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మణుగూరు సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యాచారి, బీఆర్‌ఎస్‌పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్‌పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మణుగూరు ఏరియా కార్మికసంఘాల కార్యాలయాల వద్ద ఆయా యూనియన్ల అధ్యక్షులు జెండాలు ఎగురవేసి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, అధికారులు, ప్రజాప్రతినిధులు, అసోసియేషన్లు, యూనియన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఐటీఐలో ప్రవేశాలకు ధరఖాస్తులు ఆహ్వానం

**- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్**

**మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 2 :**



మణుగూరు ప్రభుత్వ ఐటీఐలో 2025వ సంవత్సరంలో ప్రవేశాల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆ కళాశాల ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్ తెలిపారు. ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఐటీసీలలో ఈ నెల 2వ తేదీ నుంచి 21వ తేదీ వరకు ధరఖాస్తులు చేసుకోవాలన్నారు. మణుగూరు ప్రభుత్వ ఐటీఐలోని ఎలక్ట్రీషియన్, ఫిట్టర్, డ్రాఫ్ట్‌మెన్(సివిల్), డీజిల్ మెకానిక్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ అసిస్టెన్స్(కోపా)లతో పాటు మణుగూరు ఏటీసీ కేంద్రంలో ఏర్పాటుచేసిన కోర్సులు మానిఫ్యాక్చరింగ్ కంట్రోల్ ఆటోమేషన్, ఇండస్ట్రీయల్ రోబోటిక్స్ అండ్ డిజిటల్ మ్యానిఫ్యాక్చరింగ్, ఆర్టిజియన్ అడ్వాన్స్‌డ్ టూల్స్, బేసిక్ డిజైనర్ అండ్ వర్చువల్ వెరిఫైయర్, అడ్వాన్స్‌డ్ సీఅండ్‌సీ మిషనింగ్ టెక్నీషియన్, మెకానిక్ ఎలక్ట్రికల్ వెహికిల్ కోర్సుల్లో ప్రవేశాలు జరుపుతున్న తెలిపారు. 10వ తరగతి పూర్తిచేసిన వారు ఈ కోర్సుల్లో ప్రవేశం పొందవచ్చునన్నారు. ప్రవేశాలు పొందదలచినవారు సంబంధిత వెబ్‌సైట్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. ఈ అవకాశాన్ని భద్రాద్రి జిల్లా, పినపాక నియోజకవర్గంలోని యువత సద్వినియోగం చేసుకొని భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.

## ఘనంగా రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పినపాక ప్రభాతవార్త జూన్ 2:



మండల వ్యాప్తంగా గల ప్రభుత్వ కార్యాలయాలలో, పలు రాజకీయ పార్టీ కార్యాలయ వద్ద తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సోమవారం వైభవంగా నిర్వహించారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ గోపాలకృష్ణ, ఎంపీడీవో కార్యాలయంలో ఏపిఓ తాతారావు, ఎంపీడీవో సునీల్ కుమార్, పోలీస్ స్టేషన్ లో సిఐ వెంకటేశ్వర్లు,ఎస్ఐ రాజ్ కుమార్ లతో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలలో, పాఠశాలల్లో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు రామనాథం, బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సతీష్ రెడ్డి పలు పార్టీ కార్యాలయం వద్ద ఆయా పార్టీల మండల అధ్యక్షులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా తెలంగాణ సంస్కృతి, దేశభక్తి ఉట్టిపడేలా పాఠశాలల్లో సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించారు.

## ప్లాస్టిక్ వాడకం తగ్గించండి - పర్యావరణాన్ని పరిరక్షించండి

**- ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని**

పినపాక ప్రభాత వార్త, జూన్ 2:



భావితరాల భవిష్యత్ కు పర్యావరణానికి హాని కలిగే ప్లాస్టిక్ వస్తువుల వాడకాన్ని తగ్గించాలని, తక్కువ మందం కలిగిన సింగిల్‌యూజ్ ప్లాస్టిక్ క్యారీ బ్యాగ్‌లకు దూరంగా ఉండాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా ఆమె సిబ్బందితో కలిసి జానంపేట గ్రామ సమీపంలో గల రిజర్వ్ ఫారెస్ట్ ఏరియాలో ఉన్న ప్లాస్టిక్ ను తొలగించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ కు ప్రత్యామ్నాయంగా ప్రతిపాదించిన కాటన్ బ్యాగులను ఉపయోగించాలని సూచించారు.రీ సైక్లింగ్ చేసే అవకాశం లేని ప్లాస్టిక్‌ను అతిగా వాడకం వల్ల భవిష్యత్‌లో పెను ప్రమాదమే ఎదురవుతుందన్నారు.ప్లాస్టిక్ వల్ల పశువులకు సైతం నష్టం జరుగుతుందన్నారు. అనంతరం ప్లాస్టిక్ వలన ఎదురయ్యే నష్టాలు వివరిస్తూ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ఎఫ్ ఎస్ ఓ ఏడుకొండలు, రామదాస్, వెంకటమ్మ, సురేష్, ఎఫ్బిఓ లు పిచ్చయ్య, శ్యాం కుమార్, రాజేష్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి రైతు సదస్సులు

తల్లాడ, జూన్ 02, ప్రభాతవార్త



తల్లాడ మండలంలో ఈ నెల 3వ తేదీ నుండి 19వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ వి. సురేష్‌బాబు వెల్లడించారు. 3వ తేదీన అన్నారుగూడెం, బస్వాపురం, 4న గోపాలపేట, కలకొడిమ, 5న బాలపేట, కుర్నవల్లి, 6న మల్లారం, ముద్దునూరు, 9న పినపాక, లక్ష్మీపురం, 10న అంబేద్కర్ నగర్, రామానుజవరం, 11న కొడవటిమెట్ట, మిట్టపల్లి, 12న రేజర్ల, కేశవాపురం, 13న తెలగారం, నూతనకల్, 16న గొల్లగూడెం, రంగం బంజర, 17న మంగాపురం, వెంగన్నపేట, 18న తల్లాడ, బిల్లుపాడు, 19న కొత్త వెంకటగిరి, రామచంద్రాపురం గ్రామాల్లో రెవెన్యూ సదస్సులుంటాయని గ్రామపంచాయితీ కార్యాలయాల్లో జరిగే సదస్సులో రైతుల పాల్గొని అర్జీలు చేసుకోవచ్చని కోరారు.

## నాలుగో వార్డులో ఇందిరమ్మ పట్టాలు పంపిణీ

ఇల్లెందు, అర్బన్, జూన్ 2,(ప్రభాతవార్త):



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మున్సిపాలిటీ పరిధిలోని నాలుగో వార్డులో పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు రాయల్ మున్నా అక్తర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేసి చూపిస్తుందని అన్నారు.తమ వార్డులో ఇండ్లు లేని వారిని గుర్తించి లబ్ధిదారులను ఎంపిక చేసామని అన్నారు. ఈ కార్యక్రమం లో నాయకులు రాజేష్,లబ్ధిదారులు పాల్గొన్నారు.

## కొత్తగూడెం కోర్టులో ఆవిర్భావ వేడుకలు

కొత్తగూడెం లీగల్, జూన్ 2 – ప్రభాతవార్త:



తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కొత్తగూడెం కోర్టులో జాతీయ పతాకావిష్కరతెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం కొత్తగూడెం కోర్టు ప్రాంగణంలో మువ్వన్నెల పతాకాన్ని ఇన్చార్జి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి ఎస్. సరిత ఆవిష్కరించింది. పతాకావిష్కరణ అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు.కార్యక్రమంలో ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కిరణ్ కుమార్, జూనియర్ సివిల్ జడ్జి బి. రవికుమార్, స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ఠి. గోపికృష్ణ, పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి, స్పెషల్ పీపీ నీ.నాగిరెడ్డి, న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది, పోలీసు అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం వెనుక ఉన్న ఉద్యమ త్యాగాలను గుర్తు చేశారు. తెలంగాణ అనేది ఎందరో ఉద్యమకారుల, అమరవీరుల త్యాగఫలమని, వారి ఆశయాల ఫలితంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని పేర్కొన్నారు. న్యాయవ్యవస్థ తెలంగాణ అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తోందని, అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని జిల్లా జడ్జి ఎస్ సరిత ఆకాంక్షించారు.

## డయాగ్నస్టిక్ సెంటర్లను తనిఖీ చేసిన డీఎంహెచ్‌వో

కొత్తగూడెం, జూన్ 2 – ప్రభాతవార్త:

జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి డాక్టర్ ఎల్. భాస్కర్ కొత్తగూడెంలోని ప్రైవేట్ డయాగ్నస్టిక్ సెంటర్లను ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీ సమయంలో విమ్తా ల్యాబ్స్ లిమిటెడ్ అవసరమైన అనుమతులు లేకుండా పనిచేస్తోందని, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్స్ చట్టం కింద సూచించిన మార్గదర్శకాలను పాటించడం లేదని తేలింది.ఈ ఉల్లంఘనల దృష్ట్యా, అధికారులు ప్రయోగశాలను సీలు చేశారు. డాక్టర్ భాస్కర్ చట్టపరమైన, భద్రతా ప్రమాణాలను పాటించడం ప్రాముఖ్యతను నొక్కిచెప్పారు, ముఖ్యంగా ఆరోగ్య సంబంధిత సేవలలో, మరియు నిబంధనలను ఉల్లంఘించే ఏవైనా కేంద్రాలపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఆరోగ్య శాఖ అన్ని డయాగ్నస్టిక్ సెంటర్లు మరియు క్లినికల్ సంస్థలు నియమాలను ఖచ్చితంగా పాటించాలని, వాటి కార్యకలాపాలలో అత్యున్నత ప్రమాణాల సంరక్షణ చట్టబద్ధతను నిర్వహించాలని కోరింది.



# ఇల్లెందు వార్త

ఇల్లెందు, గుండాల, టేకులపల్లి

## రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలి: జడ్జి చంద్రిక

ఇల్లందు టౌన్, జూన్ 2, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కోర్టు ఆవరణలో రాష్ట్ర ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేకమంది వీరులు ప్రాణ త్యాగం చేశారన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో న్యాయవాదుల పాత్ర ఎంతో ఉందన్నారు. రాబోయే కాలంలో రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అంతకుముందు తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అమరవీరులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు కే. ఉమామహేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి కీర్తి కార్తిక్, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ఇందిరా, సీనియర్, జూనియర్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, గుమస్తాలు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్‌లో ఘనంగా ఆవిర్భావ వేడుకలు..



ఇల్లందుటౌన్, జూన్ 2 ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ప్రెస్ క్లబ్ లో ఘనంగా నిర్వహించారు. టి న్యూస్ రిపోర్టర్ చాగర్ల సంతోష్ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు, ఐజెయు జాతీయ కౌన్సిల్ సభ్యుడు గుర్రం రాజేష్ మాట్లాడుతూ సీమాంధ్ర పాలకుల వివక్ష కారణంగా తెలంగాణ ఉద్యమ అకాంక్ష రగిలింది అన్నారు. 1969 ఉద్యమం తర్వాత 2001 మలిదశ 14 సంవత్సరాల సుదీర్ఘ ఉద్యమంతో కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్ప లేదన్నారు. ఎంతోమంది అమరుల త్యాగాల వల్ల తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. 2001 నుండి జరిగిన పోరాటంలో తెలంగాణ కోసమే తెలంగాణ జర్నలిస్టులు అనే నినాదంతో ఉద్యమించారన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలో ఉన్న ఆర్టికల్ 3 ప్రకారం రాష్ట్రం ఆవిర్భవించడానికి మార్గం సులభమైందన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సరికొండ ప్రసాద్, కొత్త వెంకటేశ్వర్లు, శనిగారపు రాజేష్, బత్తుల రాధాకృష్ణ, డానియల్, మాటేటి మధుబాబు, గంట మహేందర్ రెడ్డి, నందు, శివ, తాడూరి శేఖర్, విజ్ఞాన్, వీరన్న, రాజేష్, సురేంద్రబాబు, కల్లేపల్లి రవి తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు





**అశ్వారావుపేట రూరల్, జూన్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అశ్వారావుపేట మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. పలు పార్టీలు, ప్రభుత్వ కార్యాలయాలయాల వద్ద జాతీయ జెండాలను ఎగుర వేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను జరిపారు.

### ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలో :

స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట ప్రభుత్వ క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. రాష్ట్ర ఏర్పాటుకు కృషిచేసిన అమరవీరులకు ఎమ్మెల్యే నివాళులు అర్పించారు. రాష్ట్ర అభివృద్ధిలో ప్రతీ ఒక్కరి పాత్ర కీలమని అన్నివర్గాల అభివృద్ధి లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషిచేస్తుందని తెలిపారు.

### బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో:

బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర ఆవిర్భావ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ ఇంచార్జి మెచ్చా నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ క్రమంలో తెలంగాణ తల్లి, అంబేద్కర్, జయశంకర్ విగ్రహాలకు పూలమాలలు వేసి జాతీయ జెండా, బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ చిమ్మచీకట్లో ఒంటరిగా బయలుదేరి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని కెసిఆర్ సాధించారని సాధించుకున్న తెలంగాణను బంగారు తెలంగాణగా తీర్చిదిద్దే దిశగా అడుగులు వేస్తూ పరిపాలించారని అన్నారు. మాయ మాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేస్తుందని ఎద్దేవా చేశారు. తిరిగి మరలా బిఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

### పురపాలక సంఘ కార్యాలయంలో:

అశ్వారావుపేట పురపాలక సంఘ కార్యాలయంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీ పట్టణ ప్రణాళిక అధికారిని వి శ్రీనివాసరావు త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి వందన సమర్పన చేశారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ ప్రాముఖ్యతను వివరించారు.

### బిజెపి ఆధ్వర్యంలో:

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధాన సెంటర్‌లో జాతీయ జెండాను ఎగుర వేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మట్ట వెంకటేష్, కల్యాణ్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# విజేతలకు బహుమతులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, జూన్ 2 ప్రభాతవార్త:**

క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారె ఆదినారాయణ చేతుల మీదుగా సోమవారం బహుమతులు అందజేయడం జరిగింది. మండలంలోని మండలపల్లి గ్రామంలో గ్రామ పెద్దల సహకారంతో మండలపల్లి యూత్(ఎంపిఎల్ సీజన్ 8) ప్రీమియర్ లీగ్ రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నిర్వహించారు. ఈ టెన్నిస్‌బాల్ క్రికెట్‌టోర్నమెంట్‌లో మొదటి నాలుగు స్థానాలలో విజేతలుగా నిలిచిన ప్రథమ స్థానం మండలపల్లి, ద్వితీయ అశ్వారావుపేట, తృతీయ మండలపల్లి బిటీమ్, నాలుగోస్థానంలో చీపురుపల్లి జట్లు నిలవగా వారికి ఎమ్మెల్యే చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు.




## ఘనంగా రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**దమ్మపేట రూరల్, జూన్ 2 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని మొద్దులగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి రాంబాబు జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమకారుడు కర్లపూడి బాలు మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల కల నిజమైందని అందుకు కారణం సోనియా గాంధీ అని తెలంగాణ సమాజం మొత్తం ఎప్పటికి రుణపడి ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బండి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు దొడ్డ భాస్కరరావు, తిరుపతిరావు, వాడపల్లి నవమణి రాజు, కొంగర శోభారయ్య, దొడ్డ లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి భూభారతి రెవెన్యూ సదస్సులు

**దమ్మపేట రూరల్ ,జూన్ 2 ప్రభాతవార్త :**

నేటినుండి మండలంలో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తాహసిల్దార్ భగవాన్ రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు దమ్మపేట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఆయా గ్రామ పంచాయతీలలో నిర్ణయించిన తేదీ ప్రకారం రెవెన్యూ సిబ్బంది ద్వారా సదస్సులు నిర్వహించడం జరుగుతుందన్నారు. జూన్ మూడో తేదీ నుండి 20వ తేదీ వరకు జరిగే రెవెన్యూ సదస్సుల్లో పట్టా భూములకు పాసుపుస్తకం కొరకు దరఖాస్తులు స్వీకరించబడతాయని అందుకు సంబంధించిన దరఖాస్తులు అక్కడే ప్రభుత్వం ద్వారా అందించబడతాయని పట్టాదారులు వారి భూమికి సంబంధించిన ఆధారాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

## ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రశంశ పత్రాలు

**దమ్మపేట రూరల్, జూన్ 2 ప్రభాతవార్త :**



పదవ తరగతి ఫలితాల్లో అద్భుత ప్రదర్శన కనబరిచిన మండల పరిధిలోని అంకంపాలెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు ఐటిడిఏ పి.ఓ. రాహుల్, డిడి మణెమ్మ చేతుల మీదుగా ప్రశంస పత్రాలను,నగదు అందజేశారు. సోమవారం భద్రాచలం ఐటీడీఏలో నిర్వహించిన రాష్ట్ర అవతరణ దినోత్సవ కార్యక్రమంలో ఐటీడీఏ పీవో రాహుల్ ప్రశంసా పత్రాలను అందించారు.ఆశ్రమ పాఠశాలలో అద్భుత ప్రదర్శన కనబరిచిన విద్యార్థులనుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆశ్రమ పాఠశాలలో నూటికి, నూరు శాతం ఉత్తీర్ణత రావడానికి కారణమైన ఏటీడీఓ చంద్రమోహన్, ప్రధానోపాధ్యాయురాలు శారద, వార్డెన్ నాగమణి, ఉపాధ్యాయులను, విద్యార్థులను ఆయన అభినందించారు.

**- పిఈటి నాగమణికి**

**సన్మానం**



పట్వారి గూడెం లో జరుగుతున్న రాష్ట్ర అవతరణ దినోత్సవంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న నాగమణి ఉత్తమ సేవలను గుర్తించి శాలువతో సత్కరించారు.

## అర్హులైన ప్రతీఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లు

**- అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**దమ్మపేట, జూన్ 2 ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతీ ఒక్కరికి విడతల వారీగా ఇందిరమ్మ ఇల్లు అందుతాయని అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. మండల కేంద్రం దమ్మపేట మండల పరిషత్ కార్యాలయంలో నిర్మించిన ఇందిరమ్మ మోడల్ హౌస్‌ను సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ పథకం కింద ఇండ్లు మంజూరైన లబ్ధిదారులకు ఇంటి నిర్మాణ శైలిపై అవగాహన కల్పించేందుకు ఈ మోడల్ హౌస్‌ను నిర్మించడం జరిగిందన్నారు. సొంత ఇంటి కలను నెరవేర్చుకోనే అర్హులైన లబ్ధిదారులకు నాణ్యత ప్రమాణాలతో కూడిన నిర్మాణ సూచనల కోసం ఈమోడల్ హౌస్ ఉపయోగకరంగా మారనుందన్నారు. ఎంపికైన ప్రతిఒక్కరు ఈ నమూనాతో పాటు ప్రభుత్వం నిర్దేశించిన కొలతలను అనుసరించి తమ ఇండ్లను నిర్మించుకోవాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ఇందిరమ్మ పథకం ద్వారా నిరుపేదలకు నివాస హక్కు కల్పించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. అర్హులందరికి ఇందిరమ్మ గృహాలు విడతల వారీగా కాంగ్రెస్ ప్రభుత్వం అందజేయనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భగవాన్‌రెడ్డి, ఎంపిడిఓ రవీంద్ర రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వాసం రాణి, పిఏసిఎస్ చైర్మన్ ఎల్లిన రాఘవరావు, మాజీ ఎంపిపి సోయం ప్రసాద్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రగతికి విద్య, వ్యవసాయ రంగాలు కీలకమైనవి

**- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**



**దమ్మపేట, జూన్ 2 ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రగతికి విద్య, వ్యవసాయ రంగాలు కీలకమైనవి అని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆది నారాయణ పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని లింగాలపల్లి, గండుగులపల్లి గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలలు, గండుగులపల్లి రైతు వేదికలో నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాలలో ఎమ్మెల్యే జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి విద్యార్థులకు రాష్ట్ర అవతరణ దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రగతికి విద్యారంగం, వ్యవసాయ రంగాలు ఎంతో కీలకమైనవని అన్నారు. ఈ కార్యక్రమాలలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, వ్యవసాయశాఖ అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమునగాలలో ఘనంగా తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...

**- జాతీయ జెండా ఎగరవేసిన ఎంపిఓ రాజేశ్వరి**

**కొణిజర్ల జూన్ 02 ప్రభాతవార్త :**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం జూన్ 02 ను పురస్కరించుకొని సోమవారం చిన్నమునగాల గ్రామంలో ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక గ్రామ పాలనాధికారి చిట్టెమ్మ అధ్యక్షతన జరిగిన కార్యమానికి ముఖ్య అతిధిగా హాజరైన గ్రామ స్పెషల్ ఆఫీసర్ ఎంపీవో డి రాజేశ్వరి జాతీయ జెండా ఎగరవేసి ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన మేధావులు,నాయకులు, ఉద్యోగులు,విద్యార్థులు, ప్రజలతో పాటు, ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు మరవలేవని వారి సేవలను కొనియాడి, వారి ఆశయ సాధనలో సాధించుకున్న ప్రత్యేక తెలంగాణలో ప్రజలందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగించుకుని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని



సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, కాంగ్రెస్ నాయకులు పాపగంటి చిన్నబాబు, మాజీ ఉప సర్పంచ్ దమ్మాలపాటి వెంకటేశ్వర్లు, సిపిఎం నాయకులు చింతనిప్పు నరసింహారావు, కంపసాటి శివ, పలువురు నాయకులు, పంచాయతీ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# పచ్చిరొట్ట ఎరువులతోనే అధిక భూసారం, దిగుబడులు...

**- పిఎసిఎస్ సొసైటీ ఆధ్వర్యంలో పచ్చిరొట్ట ఎరువులు పంపిణీ**

**కొణిజర్ల జూన్ 2 ప్రభాతవార్త:**

పచ్చి పచ్చిరొట్ట ఎరువులతోనే అధిక భూసారం పెరుగి అధిక దిగుబడులు సాదించవచ్చని స్థానిక కొణిజర్ల మండల వ్యవసాయ అధికారి బాలాజీ, సొసైటీ చైర్మన్ రవి అన్నారు. సోమవారం స్థానిక మండల కేంద్రమైన కొనిజర్ల లోని పిఎసిఎస్ గోపవరం సొసైటీ కార్యాలయంలో సొసైటీ చైర్మన్ చెరుకుమల్లి రవి,వైస్ చైర్మన్ నెల్లూరు రమేష్ ఆధ్వర్యంలో, వ్యవసాయ అధికారి బాలాజీ తో కలిసి రైతులకు పచ్చి రొట్ట ఎరువులను అందజేశారు.ఈ సందర్భంగా ఏవో బాలాజీ, సొసైటీ చైర్మన్ మాట్లాడుతూ స్థానిక కొనిజర్ల మండలానికి 500 క్వింటాల జీలుగు,జనుము 80 క్వింటాలు పిఎసిఎస్ సొసైటీ అదే విధంగా ఏఆర్ఎస్ కే కొనిజర్ల ఏ ఆర్ ఎస్ కె గుబ్బ గుర్తి గ్రామాలలో రైతాంగానికి అందజేశారు.వరి, మిర్చి సాగు చేసుకునే రైతులు తప్పకుండా పచ్చిరొట్ట ఎరువులు అయిన జీలుగు, జనుము తప్పకుండా సాగు చేసుకోవాలని గ్రామాల్లో పశువులు తగ్గిపోయాయని సేంద్రియ ఎరువులు లేదా భూమిలో సేంద్రీయ కార్బన్ శాతం బాగా తగ్గిపోయిందని దీనివలన రసాయనక ఎరువులు మీద బాగా



ఆధారపడవలసిన పరిస్థితి వచ్చిందని చైర్మన్ తెలియజేశారు.పెట్టుబడి పెరుగుతుందని రసాయన ఎరువులు ఎక్కువ వేస్తే చీడపీడలు బాగా పెరుగుతాయని అందుకని రైతులు పెట్టుబడి తగ్గించుకోవాలని భూమిలో సేంద్రీయ కార్బన్ పెరగాలని లక్ష్యంతో పచ్చిరొట్ట ఎరువులు తప్పకుండా సాగు చేసుకోవాలని ఈ విత్తనాలు ప్రభుత్వం 50 సబ్సిడీ మీద అందజేస్తుందని వారు తెలియజేశారు.ఈ సదవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి డి బాలాజీ,పాపగంటి సుదర్శన్,సంక్రాంతి నరసయ్య,సొసైటీ సీఈవో వెంకటేశ్వర్లు రైతులు పాల్గొన్నారు.

# కామేపల్లిలో ఘనంగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**- వాడవాడల్లో పతాకావిష్కరణలు**

**కామేపల్లి, జూన్ 2 ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను మండల కేంద్రమైన కామేపల్లి లో సోమవారం ఘనంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకొని జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. వేడుకల విశిష్టతను వివరించారు. ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు.తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ సిహెచ్ సుధాకర్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో జీ.రవీందర్, పోలీస్ స్టేషన్లో ఎస్సై బి.సా యికుమార్, రైతు వేదికలో, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏవో బి.తా రా దేవి,గ్రంథాలయంలో లైబ్రేరియన్ ఎస్. లలిత కుమారి,పీహెచ్సీలో డాక్టర్ జి.శిరీష, పశు వైద్యశాలలో డాక్టర్ జి.నాగులు, సొ సైటీ కార్యాలయంలో అధ్యక్షులు పుచ్చకా యల సత్యనారాయణ, స్థానిక బస్టాండ్ సెంటర్లో బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షు లు కన్నమాల రాంబాబు పతాకాలను ఆ విష్కరించారు.కన్నుల పండుగగా నిర్వ హించిన ఈ వేడుకలలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు



యాదవ్, మండల స్పె షల్ ఆఫీసర్ ఎం వి మధుసూదన్, ఎంపీ వో పీ.ప్రభాకర్ రెడ్డి, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఈసీ దామాల వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ టీ.నరేందర్, సీనియర్ అసిస్టెంట్ మైల వరం సాంబశివరావు, రాజకీయ పక్షాల నాయకులు అంతోటి అచ్చయ్య, ఏ.రాజు, గండమాల చంద్రావు, చిప్పలపల్లి పు ల్లయ్య, మేదర శ్రీనివాసరావు,దీవెల రంగ య్య, ఆర్ ఐ లు సక్రు నాయక్, విజయ, ఏఈఓ బి.శ్రీ కన్య, గ్రామస్తులు, హెచ్ఎం ధారావత్ మల్సూర్ నాయక్, హెల్త్ అసి స్టెంట్ ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా మంత్రి పొంగులేటి

**- ఇళ్ల వద్దకు వెళ్లి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత**

**- 18 మంది లబ్ధిదారులకు ఆరు లక్షల చెక్కులు పంపిణీ**

**- మాదారం మాజీ సర్పంచ్ నరేష్**

**కారేపల్లి జూన్ 2 ప్రభాతవార్త :**

బాధితుల సమస్యలు తనవిగా భావించి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో ఆ కుటుంబాలకు ఉంటానని మాదారం మాజీ సర్పంచ్ అజ్మీర్ నరేష్ నాయక్ అన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సహకారంతో సింగరేణి మండలం మాదారం పంచాయతీలో 18 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు ఆరు లక్షల మంజూరు కాగా సోమవారం లబ్ధిదారుల ఇళ్లకు వద్దకు వెళ్లి చెక్కులను అందజేశారు. బట్టు సంగయ్య నాగళ్ళ వెంకటేశ్వరరావు చీమల ఎర్రయ్య లతో పాటు పలువురికి మంజూరైన చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మాట్లాడుతూబాధితులు ఎవరు అధైర్య పడొద్దు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు.



మాదారం గ్రామానికి చెందిన నాగళ్ళ వెంకటేశ్వరరావు అనారోగ్యానికి గురికావడంతో మూడు దఫాలుగా 60 వేల రూపాయల చొప్పున ఆ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేసిన ఘనత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి దక్కుతుందన్నారు. మాదారం పంచాయతీలో ఆపద సమయంలో అనేక కుటుంబాలకు సహకరించినట్టు తెలిపారు. లబ్ధిదారులు ఎలాంటి ఇబ్బంది పడకూడదని మంత్రి ఆదేశాను ప్రకారం ఇళ్ల వద్దకు వెళ్లి బాధిత కుటుంబాలకు చెక్కులను అందజేస్తున్నట్లు తెలిపారు.




**కారేపల్లి, వైరా, కొణిజర్ల, ఏన్కూరు**

# మున్సిపాలిటీలో రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు

**వైరా,మే02,ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా వైరా మున్సిపాలిటీ కార్యాలయం నందు మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు సోమవారం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల్లో భాగంగా జూన్2 నుండి సెప్టెంబర్10 వరకు జరుగు వంద రోజుల యాక్షన్ ప్లాన్ సంబంధించి ప్రతిజ్ఞ, ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కమీషనర్ చింతా వేణు, మెప్మా టిఎంసి బండారుపల్లి వెంకటేశ్వర్లు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ బి.వెంకట్రావు, కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

# కారేపల్లి ఎస్సైగా బైరు గోపి

**కారేపల్లి జూన్ 2 ప్రభాతవార్త :**



కారేపల్లి ఎస్సైగా బైరు గోపి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ ఎస్ఐ గా పని చేసిన ఎన్. రాజారాం ఖమ్మం కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో మహబూబాబాద్ సిసిఎస్ లో పనిచేసిన ఎస్సై గోపి కారేపల్లి వచ్చారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణలో మండల ప్రజలు సహకరించాలని కోరారు. పలు పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు నూతన ఎస్సై గోపిని మర్యాదపూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛాలు అందించి, శాలువాలతో సత్కరించి, శుభాకాంక్షలు తెలిపారు.

# మండలంలో ఘనంగా జరిగిన ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**కారేపల్లి జూన్ 2 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సింగరేణి మండల వ్యాప్తంగా సోమవారం ఘనంగా జరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ సంపత్ కుమార్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సురేందర్ పోలీస్ స్టేషన్లో సీఐ తిరుపతి రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యాలయాల్లో పంచాయతీ కార్యదర్శులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అదేవిధంగా పేరుపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రత్యేక అధికారి ఎంఈఓ జయరాజ్ పథకావిష్కరణ చేశారు తెలంగాణ ఏర్పాటు ప్రక్రియ జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు అంశాలను ఈ సందర్భంగా వివరించారు.. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు మల్లెల నాగేశ్వరరావు రమేష్ ప్రధానోపాధ్యాయులు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని రద్దు చేయాలి

**- సోమనాథ్ సిఫారసులను అమలు చేయాలి....**

**- మండల ప్రధమ మహాసభలలో పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవి**




సత్తుపల్లి జూన్ 2 ప్రభాతవార్త:

నూతన వ్యవసాయ మార్కెట్ విధానం రద్దు చేయాలని వ్యవసాయ రంగంలో సోమనాథ్ సిఫారసులను వెంటనే అమలు చేయాలని, గిట్టుబాటు ధరల లను పార్లమెంట్ ఆమోదం చేయాలని, కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రైతన్న ఉద్యమించాలని పౌర హక్కుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుకలకుంట రవి రైతన్ననికి పిలుపునిచ్చారు . సత్తుపల్లి మండల సత్యం పేట గ్రామంలో కొరసన్న నగర్ లో సోమవారం జరిగిన సత్తుపల్లి మండల మహాసభ మండల అధ్యక్షుడు కందిమల్ల నాగ ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ మోడీ అధికారంలోకి రావడానికి స్వామినాథన్ కమిషన్ సిఫారసులు అమలు చేసి రైతులకు రెండింతల ఆదాయం తెచ్చి పెడతానని హామీ ఇవ్వడమే కాకుండా స్విస్ బ్యాంకులో ఉన్న నల్లధనం తెచ్చి ప్రతి కుటుంబానికి 15 లక్షలు బ్యాంకులో వేస్తానని మోసం చేశాడని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేయడానికి మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలను తెచ్చి రైతులకు అన్యాయం చేశారని, ఢిల్లీ కేంద్రంగా 13 నెలలు ఐక్య రైతు ఉద్యమం కొనసాగింది 750 మంది రైతుల ప్రాణాలు త్యాగం చేశారని గుర్తు చేశారు . చివరికి రైతాంగనికి క్షమాపణ చెప్పి 3 నల్ల చట్టాలు ప్రకటించారు.. కానీ మరో విధంగా నూతన వ్యవసాయ మార్కెట్ విధానాన్ని నిర్మించి చట్టం చేయడానికి ప్రయత్నిస్తూ రాన్ని ఇది మూడు రైతు వ్యతిరేక నల్ల చట్టాలకు భిన్నం కాదని.. రైతుల్ని అప్పుల భారం పెంచే విధంగా ఉపయోగపడుతుందని ఉందని దీని వెంటనే ఉపసహరించుకోవాలని డిమాండ్ చేశారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని.. అట్లాగే ఆదివాసీల, గిరిజన గిరిజన ఇతరులపై పెట్టిన కేసులోప సవరించుకోవాలని డిమాండ్ చేశారు. కబ్జా లో ఉన్న గిరిజన లకు,గిపట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.... అనంతరం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా నాయకులు గంట శ్రీనివాస్ అఖిలభారత ఐక్య రైతు సంఘం డివిజన్ కార్యదర్శి ఓగ్గు నాగిరెడ్డి, ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా టి యు సి ఐ జిల్లా కోశాధికారి అమర్లపూడి శరత్ పార్టీ మండల కార్యదర్శి తాటి రాజు మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా మండల నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడిగా సున్నం రాజారావు, ఉపాధ్యక్షుడిగా బొజ్జ విశ్వనాథం, కార్యదర్శిగా కొరస వెంకటేష్, సహాయ కార్యదర్శిగా తాటి రాజు, కోశాధికారిగా నడకుదురు భాస్కరరావు తో పాటు మరో పదిమందిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు గంపకేశ్వరరావు, గుండు పోలయ్య, జువ్వాజి చిన్నబద్రం, తాటి ముత్యాలు హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో ఘనంగా జరిగిన రాష్ట్ర అవతరణ వేడుకలు...

**- కార్యాలయాల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండాలు...**

సత్తుపల్లి జూన్ 2 ప్రభాతవార్త:



రాష్ట్ర అవతరణ దినోత్సవం వేడుకలు సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా ఐదు మండలాల్లోని ప్రభుత్వ,ప్రైవేటు, స్వచ్ఛంద సంస్థల కార్యాలయాల్లో సోమవారం మువ్వన్నెల జెండా రెపలాడింది. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో, జాతీయ నాయకుల విగ్రహాల వద్ద, మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, విగ్రహానికి, ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్, లో పూలమాలలు వేసి మువ్వన్నెల జెండాలను ఎగరవేశారు. వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ కే నరసింహ, రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దార్ పున్నం సత్యనారాయణ, ఏసీ పి కార్యాలయంలో ఏసిపి ఏ రఘు, పోలీస్ స్టేషన్లో సిఐటి కిరణ్, సబ్ రిజిస్టార్ కార్యాలయంలో శ్రీనివాస్, ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సూపరెంటెండెంట్ వెంకటేశ్వర్లు, నీటిపారుదల శాఖ కార్యాలయంలో ఈ ఈ శ్రీనివాస్ రెడ్డి, అటవీ అభివృద్ధి డివిజన్ కార్యాలయంలో డి ఎం గణేష్, ఫారెస్ట్ రేంజ్ కార్యాలయంలో రేంజర్ స్నేహలత, జె.వి.ఆర్ కిష్టారం



ప్రాజెక్టుల్లో ప్రాజెక్టు అధికారులు ఎన్వీఆర్ ప్రహ్లాదు, ఎంవి నరసింహారావు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సిహెచ్ నాగేశ్వరరావు, విద్యుత్తు డి ఈ కార్యాలయంలో డి ఈ రాములు, మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ జె శ్రీనివాసరావు, పలు ప్రభుత్వ కార్యాలయాల్లో అధికారులు మువ్వన్నెల జెండాలు ఎగరవేసి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వందనపు సత్యనారాయణ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు డిసిసిబి డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య కాంగ్రెస్ ప్రముఖులు తోట సుజలా రాణి,చల్లగుండ్ల నరసింహారావు, దొడ్డ శ్రీనివాసరావు, ఇమినేని ప్రసాదు, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, కమలపాషా, పింగళి శామ్యూల్, సిపిఐ నాయకులు దండు ఆదినారాయణ, తదితరులు పాల్గొనగా ఈ సందర్భంగా మిఠాయిలు స్వీట్లు పంచిపెట్టారు.

# అమరుల త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం

**- తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే**

**- ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి**

కల్లూరు జూన్ 02 ప్రభాతవార్త:

అమరుల త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అందుకు తెలంగాణ ప్రజలంతా సోనియా గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉండాలని కల్లూరు ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి అన్నారు.కల్లూరు వ్యవసాయ మార్కెట్ లో గ్రేడ్ వన్ కార్యదర్శి గుండగోని సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జెండా ఆవిష్కరణ సభలో పాల్గొని, జాతీయ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగాఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం ఎందరో విద్యార్థులు, యువకులు ప్రాణాలు అర్పించారని, వారి ప్రాణం త్యాగ ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కొట్లాడి తెలంగాణ సాధించామని మలిదశ ఉద్యమంలో విద్యార్థుల మరణాలు చూసిచలించిన సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేశారని అన్నారు. విద్యార్థుల ఉద్యమం వల్లే తెలంగాణ వచ్చిందని, ఈ ఉద్యమాల్లో ఎందరో బిడ్డలు తమ ప్రాణాలను అర్పించారని,వారి



త్యాగాల ఫలితమే తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని అలాంటి అమరవీరులకు తెలంగాణ జాతి యావత్తు రుణపడి ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం సందర్భంగా తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన అమరవీరులకు నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఏనుగు సత్యంబాబు, భాగం ప్రభాకర్ చౌదరి, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆళ్ళకుంట నరసింహారావు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్, ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,దారా రంగా, దామాల సురేష్ బాబు,బైర్ల కాంతారావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు దామాల రాజు, ఉబ్బన శ్రీనివాసరావు,ఎనుముల రాము,తోట సుబ్బారావు, పసుపులేటి శ్రీనివాసరావు,ఉస్మాన్,ఖాలీద్, ఎస్ కె బాజి,పొన్నూరు వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

# కోనేట్లో స్నానమాచరించిన భక్తులు

పెనుబల్లి, జూన్ 02, ప్రభాతవార్త:

పెనుబల్లి మండలం, నీలాద్రిశ్వర స్వామి దేవస్థానం నీలాద్రి నందు సోమవారం సందర్భంగా భక్తులు కోనేట్లో స్నానం ఆచరించి



స్వామివారికి అభిషేకములు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్. రజనీ కుమారి తెలిపారు.




# తెలంగాణా తల్లి విగ్రహానికి మాజీ సర్పంచుల వినతి పత్రం

పెనుబల్లి ప్రభాతవార్త, జూన్ 02:



తెలంగాణ రాష్ట్ర సర్పంచుల సంఘం పిలుపుమేరకు సంవత్సరంన్నర కాలంగా పెండింగ్లో ఉన్న తమ బిల్లులను వెంటనే చెల్లించాలంటూ సోమవారం తెలంగాణ తల్లి విగ్రహానికి పెనుబల్లి మండల సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. మండల పరిధిలోని అడవి మల్లెల పల్లె ప్రకృతి వనం నందు గల తెలంగాణ తల్లి విగ్రహానికి తమ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు మందడపు.అశోక్ కుమార్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా గత ప్రభుత్వంలో మంజూరైన అనేక అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు అందిన కాడికి అధిక వడ్డీలకు తెచ్చి అప్పులు చేసి భార్యాల మెడల్లో బంగారం సైతం తాకట్టు పెట్టి పనులు పూర్తి చేసి సంవత్సరంన్నర కాలం అవుతున్న నేటికీ బిల్లులు ఇవ్వకపోవడం వలన తమ కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు మారినంత మాత్రాన అభివృద్ధి పనులతో గ్రామాలను అభివృద్ధి చేసిన సర్పంచుల పెండింగ్ బిల్లులను ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అధికార పార్టీలో ఉన్న బడాబడా కాంట్రాక్టర్లు పెండింగ్ బిల్లులు ఇవ్వడానికి ఉన్న వందల కోట్ల రూపాయలు,సర్పంచ్ల బిల్లులు ఇవ్వడానికి మాత్రం లేవా అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం ఇటీవల సర్పంచుల పెండింగ్ బిల్లులు చెల్లించామంటూ ప్రకటన ఇవ్వడం ఎంతవరకు సమంజసంమన్నారు. ఏ ఒక్క సర్పంచ్ కు కూడా పెండింగ్ బిల్లులు రూపాయి కూడా తమ ఎకౌంటుకు జమ కాలేదని వారన్నారు.ప్రభుత్వం ఒకరైన సర్పంచులు రావాల్సిన కోట్లాది రూపాయల పెండింగ్ బిల్లులను చెల్లించిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల సర్పంచ్ల సంఘం కార్యదర్శి గోదా.చెన్నారావు,దొడ్డపనేని. రవి కోమటి.ప్రసాద్ తదితరులున్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులకు యోగ పైన అమృత ఆహారంపైన అవగాహన సదస్సు

పెనుబల్లి, ప్రభాతవార్త, జూన్ 02:

మండలం లో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవ సంబరాలలో భాగంగా, ఆరవ రోజు పెనుబల్లి మండలం విశ్రాంత ఉద్యోగుల సంఘానికి, యోగ పైన అవగాహన కల్పించి, యోగ సాధన తో పాటు, అమృత ఆహారం తీసుకోవడం వలన కలిగే ప్రయోజనాలను యోగా ఇన్స్ట్రక్టర్లు రామకృష్ణ, శిరీష వివరించడం జరిగినది... నిత్యజీవితంలో అమృత ఆహారం తీసుకోవడం వల్ల మనలో ఉన్న సద్గుణాలు ప్రేరేపించబడి మనలో ఉన్న అరిషడ్ వర్గాలన్నిటిని జయించడానికి అవకాశం ఉంటుంది.. ప్రతి మనిషి శాంత స్వభావంతో, ప్రేమ,ఆప్యాయత అనురాగాలతో, సత్ప్రవర్తనతో మెలుగుతాడు అని యోగా మాస్టర్ రామకృష్ణ వివరించారు.. ఈనెల జూన్ 21వ తారీఖున జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమానికి,ఉద్యోగ సంఘాలు, గ్రామ ప్రజలు అందరూ కూడా పాల్గొనాలని ఆయుష్ విభాగం వారు కోరడం జరిగినది... ఈ కార్యక్రమానికి ఆయుష్ మెడికల్ ఆఫీసర్ శ్రీనివాస్ నాయక్, ఫార్మసిస్ట్ అఖిల, నారాయణమ్మ, రిటైర్డ్ ఉద్యోగులు చాంద్ భాషా, ముస్తఫా, రిటైర్డ్ సి ఐ నర్సిరెడ్డి, సుంకర సత్యనారాయణ, కురువేటి సత్యనారాయణ అనేకమంది రిటైర్డ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో పాలేరు రాష్ట్రంలోనే ప్రధమ స్దానం

## -మంత్రి పొంగులేటి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి వెల్లడి

**నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్తః**

ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణంలో పాలేరు నియోజకవర్గం రాష్ట్రం లోనే ప్రధమ స్దానంలో నిల్చి చరిత్ర సృష్టించిందని రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖ మంత్రి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తుంబూరి దయాకర్‌రెడ్డి వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం సదాశివపురం గ్రామంలో కాంగ్రేస్ జండాను ఆయన ఆవిష్కరించారు. వివిద రాజకీయ పార్టీలకు చెందిన పలువురు కార్యకర్తలు తుంబూరి దయాకర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రేస్ పార్టీలో చేరారు. కాంగ్రేస్ పార్టీలో చేరి వారందరికి ఆయన కాంగ్రేస్ కండువాలను ఆయన కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అలాగే, మంగాపురంతండాలో పేదలకు ఇందిరమ్మ ఇళ్ళ పట్టాలను ఆయన పంపిణీ చేసారు. గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. మండ్రాజుపల్లి కొత్తూరులో ఇందిరమ్మ ఇళ్ళకు ఆయన శంఖుస్దాపన చేసారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, ఎంపిడివో యం.యర్రయ్య, నేలకొండపల్లి వ్యవసాయ మారె ్కట్ కమిటి చైర్మన్



వెన్నపూసల సీతారాములు, జిల్లా, మండల కాంగ్రేస్ నాయకులు శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, రాయపూడి నవీన్, లక్కం ఏడుకొండలు, ధీరావత్ బాలాజీ, వల్లాల రాధాకృష్ణ, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, జెర్రిపోతుల అంజనీ, కడియాల శ్రీనివాసరావు, నర్రా పూర్ణ, గుడిబోయిన వెంకటేశ్వర్లు, వేగినాటి లక్ష్మీనర్సయ్య, జంగం లక్ష్మీనారాయణ, మీసా నాగేశ్వరరావు, అనంత కాశయ్య, నాగేశ్వరరావు, ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవం వేడుకలు

**నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్తః**



తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం నేలకొండపల్లి నందు వివిద ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, సంస్దల లోను రాష్ట్ర ఆవిర్బావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ స ందర్బంగా జాతీయ త్రివర్ణ పతాకాల ఆవిష్కరణలు వేడుకగా జరిగాయి. స్దానిక వ్యవసాయ మార్కెట్ కార్యాలయం నందు ఆమార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు జాతీయ జండాను ఎగురవేసారు. మండల బిఆర్‌ఎస్ పార్టీ కార్యాలయం నందు మండల బిఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య, మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపిడివో యం.యర్రయ్య, మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఒరుగంటి వెంకటేశ్వర్లు, నేలకొండపల్లి మేజర్ గ్రామ పంచాయతీ



కార్యాలయం ఆవరణ నందు స్దానిక ఎంపిడివో, గ్రామ పంచాయతీ స్పెషలాఫీసర్ యం.ఎర్రయ్య జాతీయ పతాకాన్ని ఎగుర వేసారు. ఇక్కడి పోలీస్ స్టేషన్‌లో ఎస్సై పి.సంతోష్, ప్రొహిభిషన్, ఎక్సైజ్ స్టేషన్‌లో సిఐ జగన్నాధరావు జాతీయ పతాకాన్ని ఎగురవేసారు. అలాగే, స్దానిక సబ్‌ట్రెజరరీ, ప్రభుత్వ హస్పిటల్, ఎన్‌ఎస్‌పి సబ్‌డివిజన్ కార్యాలయంల వద్ద సంభందిత అధికారులు జాతీయ పతాకాలను ఎగురవేసారు. అంతేకాక, పైనంపలి ్ల, నేలకొండపల్లి, నాచేపలి ్ల, చెన్నారం, బోదులబండ, మూటాపురం పిఏసిఎస్‌ల వద్ద ఆయా సొసైటీల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, వందనపు నాగేశ్వరరావు, అనంతు కాశయ్య, బాగం హేమంతరావు జాతీయ జండాలను ఎగుర వేసారు. అలాగే, వివిద బ్యాంక్‌లు, పలు స్వచ్ఛంద సంస్దల ఆధ్వర్యంలో జాతీయ త్రివ ర్ణ పతాకాలను ఎగుర వేసారు. అనంతరం అందరికి మిఠాయిలను పంపిణీ చేసారు.

# కేటీఆర్ ఆదేశాలతో ప్రతి గ్రామములో ఎగిరిన గులాబీ జెండా

## - ప్రతి గ్రామంలో రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వేడుకలు

**తిరుమలాయపాలెం, జూన్ 02(ప్రభాతవార్త) :**



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు తిరుమలాయపాలెం మండల వ్యాప్తంగా సోమవారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా, ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ జెండాలను ఆవిష్కరించి, ఆవిర్భవ దినోత్సవ వేడుకొను ఘనంగా నిర్వహించారు. జల్లేపల్లి : మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న గ్రామమైన జల్లేపల్లిలో పార్టీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వీరన్న మాట్లాడుతూ.. కెసిఆర్ తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా రాష్ట్రం కోసం పోరాడిన తీరు మరువలేనిది, మూడున్నర కోట్ల ప్రజల ఆశలు, ఆకాంక్షలకు, దశాబ్దాల పోరాటాలకు ప్రతిరూపంగా, విద్యార్థులు, యువత బలిదానాలతో ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు దివేల శ్రీనివాస్, పొట్ల జగదీష్, హనుమంతరావు, గుగులోత్ బధ్య నాయక్, అన్యపర్తి ఉప్పయ్య, మాచర్ల లక్ష్మణ్, మేకల రమేష్, గాదరి వీరస్వామి తదితరులు పాల్గొన్నారు. బచ్చోడు :తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామంలో తెలంగాణ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు జక్కుల యాదగిరి జెండా ఎగరవేసి తెలంగాణ ఆవిర్భావంలో కేసీఆర్ కృషిని కొనియాడారు. రానున్న రోజుల్లో బి.ఆర్.ఎస్ దే అధికారం అని కందాల నాయకత్వంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరు కృషిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో



సీనియర్ నాయకులు అనపర్తి కొండలు, అంగిరేకుల రమణ, రామణబోయిన రామచంద్రు, లక్ష్మీనారాయణ, చింతల వీరయ్య, శ్రీకాంత్, లింగరాజు, అప్పయ్య, రాజు, లింగయ్య, కృష్ణ కాంత్ గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. రాజారం : బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజారం గ్రామంలో గ్రామశాఖ అధ్యక్షులు రంగాపురం బాలకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా బాలకృష్ణ మాట్లాడుతు, రాష్ట్రం ఏర్పడి 11 సంవత్సరాలు పూర్తి చేసుకుని 12వ వసంతంలోకి అడుగుపెడుతోన్న సందర్భంగా ప్రజలందరికీ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గత బీ.ఆర్.ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అధిహృద్ధి చెంది దేశంలోనే మొదటి స్థానంలో అంటే నేటి కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం ఆదాప్ పాతాళంలోకి నెట్టివేయబడింది. మళ్ళీ బి.ఆర్.ఎస్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు అందుకు ప్రతీ కార్యకర్త కేసీఆర్ ప్రభుత్య ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేల్పుల మల్లయ్య, సామ వెంకట్ రెడ్డి, బిక్షంరెడ్డి, సురేందర్ రెడ్డి, లింగా రెడ్డి, చిన్న రాం రెడ్డి, తిరుమల రెడ్డి రవీందర్ రెడ్డి, ఏనుగ సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, జంపాల రమేష్, సామ శంకర్ రెడ్డి, నారాయణ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కొమ్ము మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్‌ఎస్ కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకోం

## -ప్రాణాలు అడ్డుపెట్టి కార్యకర్తలను కాపాడుకుంటా
## -పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి
## -భారీగా బిఆర్‌ఎస్ శ్రేణుల మోటార్‌బైక్‌ల ర్యాలీ

**నేలకొండపల్లి, జూన్ 2 ప్రభాతవార్తః**



బిఆర్‌ఎస్ కార్యకర్తల జోలికి ఎవ్వరైనా వస్తే చూస్తూ ఊరుకోనని, నా ప్రాణాలు అడ్డుపెట్టి అయినా కార్యకర్తలను కాపాడుకుంటానని పాలేరు అసెంబ్లీ నియోజకవర్గం మాజీ శాసనసభ్యుడు, బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. నా దగ్గర డబ్బులు లేకపోయినా పేదవాళ్ళకు సహాయం చేస్తానని ఆయన చెప్పారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రజల కోసం పని చేస్తే మంచిదని ఆయన హితవు చెప్పారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవంను పురస్కరించుకుని సోమవారం కొత్తకొత్తూరు గ్రామం నందు ఆగ్రామ బిఆర్‌ఎస్ పార్టీ కమిటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్‌ఎస్ పార్టీ జండా దిమ్మెను ఆయన ప్రారంభించి, బిఆర్‌ఎస్ జండాను ఎగురవేసారు. అనంతరం, జాతీయ జండాను ఆయన ఎగురవేసారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి నేలకొండపల్లికి వస్తున్న పాలేరు మాజీ శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డికి నేలకొండపల్లి మండల బిఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పైనంపల్లి గ్రామం వద్ద గల టోల్‌ప్లాజా దగ్గర నుంచి కొత్తకొత్తూరు గ్రామం వరకు మోటార్‌బైక్‌లతో బిఆర్‌ఎస్ జండాలతో, నినాధాలు చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. అలాగే, సదిశివపురం గ్రామంలో బిఆర్‌ఎస్ జండా దిమ్మెను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా కొత్తకొత్తూరు గ్రామం వద్ద జరిగిన బిఆర్‌ఎస్ సభలో కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ ప్రజల గుండెలలో కందాళ ఉపేందరరెడ్డి ఎల్లప్పుడు ఉంటాడని ఆయన చెప్పారు. నాయకులు ప్రజల మనసు గెల్చుకుని గుండెలలో ఉండాలన్నారు. ప్రస్తుతం కాంగ్రేస్ పార్టీ నాయకులు 10శాతం మాత్రమే కాంగ్రేస్‌లో ఉన్నారని, మిగిలిన 90శాతం మంది మన వైపే ఉన్నారని ఆయన చెప్పారు. బిఆర్‌ఎస్ హయాంలో రైతులు ఎప్పుడు ఇబ్బందులు పడలేదని ఆయన చెప్పారు. కాంగ్రేస్ ప్రభుత్వంలో ధాన్యం కొనుగోలు చేయకుండా రైతులను ఇబ్బందులు పెడుతున్నారని ఆయన విమర్శించారు. పాలేరు నియోజకవర్గంలో తాను ప్రజల కోసం మంచి పనులు చేయలేదని కనీసం 2శాతం మంది ప్రజలు అంటే నేను రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఆయన చెప్పారు. మీరు ఒక దెబ్బ కొడితే మేము రెండు దెబ్బలు కొడతాం, మీరు రెండు దెబ్బలు కొడితే మేము ఆరు దెబ్బలు కొడతామని ఆయన కాంగ్రేస్ పార్టీ నాయకులను గట్టిగా హెచ్చరించారు. రాజకీయాలు ఎప్పుడు శాశ్వితం కాదని, మనం ప్రజల కోసం మంచి తనంతోచేసిన పనులే శాశ్వితమని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్‌చైర ్మన్ మరికంటి ధనలక్ష్మి, పైనంపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు, డిసిఎంఎస్ డైరక్టర్ డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, నేలకొండపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు కోటి సైదారెడ్డి, సిడిసి మాజీ చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, మండల బిఆర్‌ఎస్ కార్యదర్శి వెన్నబోయిన శ్రీను, జిల్లా, మండల బిఆర్‌ఎస్ నాయకులు మరికంటి రేణుబాబు, యాతాకుల భాస్కర్, కమదన ప్రవీణ్, ఎస్‌కే.హుస్సేన్, గొలుసు రవి, ఎండి వాజిద్, చాగంటి మధుసూదనరావు, పగిడిమర్రి అజయ్, సాగి రామారావు, అనగాని నర్సింహరావు, నంబూరి సత్యనారాయణ, పగిడికత్తుల రాంబాబు, శీలం వెంకటలక్ష్మీ, కుక్కల సామేలు, మాదాసు ఆదాం, ఖమ్మం రూరల్, తిరుమలాయపాలెం, కూసుమంచి మండలాల బిఆర్‌ఎస్ అధ్యక్ష, కార్యదర్శులు, బిఆర్‌ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నాం





## రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## ఒకే సంవత్సరం రైతులకు నేరుగా 35 వేల కోట్లకు పైగా నిధులను అందించాం

## సామాన్యుడిలా కలిసిపోతూ పేదల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేస్తున్న జిల్లా కలెక్టర్ కు ప్రత్యేక అభినందనలు

## భక్త రామదాసు కళాక్షేత్రంలో నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గం రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో పాల్గొన్న మంత్రి తుమ్మల

**ఖమ్మం, జూన్ 2, ప్రభాతవార్త :**

గత పాలకులు రాష్ట్రంపై మోపిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షలను నెరవేరుస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. సోమవారం సాయంత్రం నగరంలోని స్థానిక శ్రీభక్త రామదాసు కళాక్షేత్రం నందు నిర్వహించిన ఖమ్మం నియోజకవర్గ స్థాయి రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకల కార్యక్రమాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, నగర మేయర్ పునుకొల్లు నీరజ, ప్రజాప్రతినిధులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వీడియో రూపంలో ప్రదర్శించారు. ఖమ్మం నియోజకవర్గం వార్షిక నివేదికను తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ పోలీస్ కుటుంబంలో నుంచి వచ్చినప్పటికీ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ రైతులు, మహిళలు, ప్రజల అవసరాల పట్ల సానుకూలంగా వ్యవహరిస్తూ, సామాన్యుడిగా వెళ్లి ప్రజలలో కలిసి పోతున్నారని, ప్రభుత్వ పథకాలను ఏ రకంగా అమలు చేస్తే జిల్లా ప్రజలకు మేలు చేయవచ్చు అని ఆలోచించి మానవతా కోణంతో నిర్ణయాలను జిల్లా కలెక్టర్ తీసుకుంటున్నారని, సంవత్సర కాలంలో ప్రజలలో కలెక్టర్ గా మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు. ఖమ్మం నియోజకవర్గం అభివృద్ధి సంక్షేమ పథకాల ఫలాలపై రూపొందించిన నివేదిక ప్రతి ఒక్కరికి చేరేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే ప్రజల ఆకాంక్షల మేరకు నూతన పథకాలను మహిళలు, రైతులు, యువకులు కేంద్రంగా ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. గత పాలకుల నుంచి వచ్చిన ఆర్థిక భారాన్ని మోస్తూ ప్రజల ఆకాంక్షల మేరకు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుదారులకు 10 వేల కోట్లతో సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ఒక సంవత్సర కాలంలో రైతులకు 35 వేల కోట్ల పైగా నిధులు నేరుగా అందించామని అన్నారు. నార్లు వేసే కంటే ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ అవుతాయని మంత్రి తెలిపారు. ప్రభుత్వం ప్రస్తుతం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు, ఇతర ఎరువులు రైతులకు సబ్సిడీతో అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి కోసం రాష్ట్రంలో సంవత్సరానికి ప్రభుత్వం 40 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని వీటిని సక్రమంగా వినియోగించుకునేలా స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని అన్నారు. నిరు పేదలకు ఇచ్చే నిధులు వృథా కావద్దని అన్నారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని, కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో ప్రభుత్వం పాలన సాగిస్తోందని అన్నారు. సీతారామ ఎత్తిపోతల పథకం త్వరగా పూర్తిచేసి రైతులకు నీరు అందిస్తామని, జాతీయ రహదారుల నిర్మాణం ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తామని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు వారి డివిజన్/వార్డు పరిధిలో ప్రభుత్వం ద్వారా ఎవరికి ఎటువంటి లబ్ధి జరిగిందో వివరాలు సేకరించాలని అన్నారు. పేద ప్రజలు మనపై పెట్టుకున్న విశ్వాసం నెలకొల్పేలా మన పాలన సాగాలని మంత్రి తెలిపారుజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ. అమ్మాయి పుడితే పండగ వాతావరణం ఉండాలనే లక్ష్యంతో మా పాప మా ఇంటి మణి దీపం కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో గత 12 వారాలుగా విజయవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. జిల్లా అధికారులు ఆడపిల్ల పుట్టిన ఇంటికి వెళ్ళి స్వీట్ బాక్స్ అందించి తల్లిదండ్రులను సన్మానించడం ద్వారా అమ్మాయి పుట్టడం ఒక అదృష్టం అనే భావన వ్యాప్తి చేస్తున్నామని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద అనేక వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నామని, స్త్రీ టీ స్టాల్, షీ రాక్స్ సెంటర్, క్యాంటీన్ వంటి 4 వేలకు పైగా వ్యాపార యూనిట్ లను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేశామని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసిన పరికరాలు విక్రయించేందుకు ఖమ్మం మహిళా మార్ట్ ను ఇటీవలే మంత్రి ప్రారంభించారని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం క్రింద 640 మంది పైగా లైసెన్స్ సర్వేయర్లకు శిక్షణ అందిస్తున్నా మని, వీటిలో 300 పైగా మహిళలు ఉన్నారని, ఆర్టిసి బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం వల్ల మహిళలు ఉపాధి అవకాశాలు పెరిగాయని అన్నారు. యువతకు స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ప్రభుత్వ రంగంలో ఉన్న 55 వేలకు పైగా ఖాళీలను మొదటి ఏడాది లోనే భర్తీ చేసిందని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ప్రభుత్వం 200 కోట్ల నిధులతో నిర్మాణ పనులు చేపట్టిందని, ప్రస్తుతం మన జిల్లాలో ఖమ్మం ,పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో వీటిని నిర్మాణానికి టెండర్లు పూర్తి చేశామని, అదేవిధంగా సత్తుపల్లి, వైరా నియోజకవర్గంలో యంగ్ ఇండియా సమీకృత స్కూల్స్ త్వరలో టెండర్లు చేపడతామని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల పేరిట స్వయం సహాయక మహిళా సంఘాల ద్వారా 32 కోట్లతో ప్రభుత్వ పాఠశాలలో మౌళిక వసతుల కల్పించే పనులు పూర్తి చేశామని అన్నారు. వుయ్ కెన్ లెర్న్ అనే స్కీం క్రింద 60 పాఠశాలల్లో విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ కోర్సు నేర్పామని, రాబోయే సంవత్సరంలో 200 పాఠశాలలకు దీన్ని విస్తరిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. రికార్డు స్థాయిలో జిల్లాలో వరి సాగు జరిగిందని, 300 కు పైగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు సేకరణ పూర్తి చేశామని, రైతులకు రెండు సీజన్లు కలిపి దాదాపు 150 కోట్లకు పైగా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించామని, ప్రజలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. లాభదాయక వ్యవసాయం ప్రోత్సహించేందు కు ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు ప్రోత్సహిస్తుందని, గత 12 నెలల కాలంలో నూతనంగా దాదాపు 30 వేల ఎకరాల రైతులు ఆయిల్ పామ్ సాగు చేసేందుకు డీడీలు చెల్లించారని కలెక్టర్ తెలిపారు. రైతు నేస్తం కార్యక్రమం క్రింద రైతు వేదికలలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆధునిక సాగు పద్ధతులపై శాస్త్రవేత్తలతో రైతులకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. మహిళల ఆరోగ్యాన్ని కాపాడేందుకు పేదల ఇంటికి గ్యాస్ సిలిండర్ అందిస్తున్నామని, గ్యాస్ సిలిండర్ భారం పేదలపై పడకుండా ప్రభుత్వం 500 రూపాయలకే సబ్సిడీతో సరఫరా చేస్తుందని అన్నారు. పేదలకు సొంతింటి కల నెరవేర్చేందుకు అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకం ద్వారా ప్రజల జీవన విధానం మారిపోతుందని, ప్రజలలో ధైర్యం పెరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ లో ముందస్తుగా 3 వేల 500 ఇండ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని, రాబోయే రోజుల్లో అర్హులైన అందరికీ దశలవారీగా ఇందిరమ్మ ఇండ్లు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసిందని, మహిళా సంఘాలు ఆర్థికంగా బలోపేతం అవ్వాలని వడ్డీ లేని రుణాలు అందిస్తున్నా మని అన్నారు. జడ్పి సీఈవో దీక్ష రైనా మాట్లాడుతూ,.. ప్రజల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని, ప్రత్యేక రాష్ట్ర సాధనకు అనేక పోరాటాలు జరిగాయని, అమరులు వారి ప్రాణాలను త్యాగం చేశారని ఆమె గుర్తు చేశారు. రాష్ట్రం ఏర్పడిన 11 సంవత్సరాల తర్వాత ఐక్యతకు, అభివృద్ధికి చిహ్నంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందని అన్నారు. వ్యవసాయం, సాంకేతికత, వైద్యం వంటి అన్ని రంగాలలో తెలంగాణ రాష్ట్రం అద్భుత ప్రగతి సాధించిందని అన్నారు. దేశంలోని ప్రతి అభివృద్ధి ప్రమాణాల్లో తెలంగాణ రాష్ట్రం అత్యున్నత స్థానంలో నిలుస్తుందని ఆమె తెలిపారు. అంతకుముందు కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు నిర్వహించిన కళా ప్రదర్శనలు వీక్షకులను ఆకట్టుకున్నాయిఅనంతరం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు నాణ్యత గల విత్తనాలను పంపిణీ చేశారు. మెప్మా క్రింద 178 మహిళా సంఘాలకు 10 కోట్ల రూపాయల బ్యాంకు లింకేజీ రుణాల చెక్ ను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహ్రా , మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా, డిప్యూటీ సీఈవో నాగపద్మజ, జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, రైతులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# సుక్మా జిల్లాలో 16 మంది మావోయిస్టుల లొంగుబాటు

## లొంగిపోయిన వారిపై 25 లక్షల రివార్డు

## ఎస్పీ కిరణ్ చవాన్

**చర్ల ,జూన్2,( ప్రభాతవార్త )**

చత్తీస్‌గఢ్ రాష్ట్రంలోని సుక్మా జిల్లా పదహారు మంది మావోయిస్టులు లొంగిపోయారు. లొంగిపోయిన వారిపై 25 లక్షల రివార్డు ఉన్నట్లు సుక్మా ఎస్పీ కిరణ్ చవాన్ తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చత్తీస్‌గఢ్ ప్రభుత్వ చేపడుతున్న నియాద్ నెలనార్ పునరావాస విధానం ఆదిహాసీ గ్రామాలలో ప్రభుత్వ పోలీసులు చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలకు వీరంతా ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. లొంగిపోయిన వారిలో ఇద్దరు హార్డ్ కోర్ మావోలు ఉన్నట్లు తెలిపారు. వీరికి ప్రభుత్వ పరంగా అందాల్సిన అన్నీ సౌఖర్యాలను అందిస్తామని తక్షణ సహాయం క్రింద నగదు అందించనున్నట్లు తెలిపారు.

